ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



విశాఖపట్నం

జిల్లా వార్తలు

శనివారం 16 మార్చి 2024

అతకని అలల వంతెన

- మూన్నాళ్ల ముచ్చటగా ముగిసిన వైనం
- అలల తాకిడితో ఆర్‌కే బీచ్‌లో ఎత్తివేత
- మరోచోట ఏర్పాటుకు అధికారుల యత్నాలు



- వివరాలు మెయిన్ 11లో

అంధ ఉపాధ్యాయురాలికి ఇన్విజిలేషన్

- ప్రసూతి సెలవులో ఉన్న టీచర్‌కూ విధులు
- టెన్త్ పరీక్షల నిర్వహణలో అధికారుల వైఖరి

విశాఖపట్నం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల నిర్వహణలో అధికారుల లీలలు బయటపడుతున్నాయి. అంధ ఉపాధ్యాయురాలు, ప్రసూతి సెలవులో ఉన్న టీచర్‌కు ఇన్విజిలేషన్ విధులు అప్పగించి ఘనత చాటుకున్నారు. కొన్ని పాఠశాలల్లో పనిచేస్తున్న వారిలో 90 శాతం మందిని ఇన్విజిలేషన్ విధుల్లో నియమించారు.

ఈనెల 18 నుంచి నెలాఖరు వరకు జిల్లాలో పదోతరగతి పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల నిర్వహణకు 1,400 మంది టీచర్లను ఇన్విజిలేషన్, మరో 300 మంది సీనియర్ టీచర్లను చీఫ్ సూపరింటెండెట్లు, డిపార్టుమెంట్ అధికారులుగా నియమించారు. అయితే మహారాణిపేట ఎంవీడీ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సాంఘిక శాస్త్రం స్కూలు అసిస్టెంట్ కొల్లూరు లక్ష్మీనారాయణమ్మ అంధురాలు, ఈమెను ద్వారకానగర్‌లోని రవీంద్రభారతి పాఠశాల ఇన్విజిలేషన్ విధుల్లో నియమించారు. పాఠశాల నుంచి ఇన్విజిలేషన్ విధులు నిర్వహించే టీచర్ల జాబితా నుంచి ఈమెను మినహాయించకుండా హెచ్‌ఎం వివరాలను డీఈవో కార్యాలయానికి పంపితే అక్కడ అధికారులు కూడా అన్ని వివరాలు పరిశీలించకుండా విధుల్లో నియమించారు. సాధారణంగా పరీక్షలలో చూసిరాతలు లేకుండా చూడడమే ఇన్విజిలేటరు బాధ్యత. అంధురాలికి విధులు అప్పగించి విద్యాశాఖ నిర్లక్ష్యాన్ని చాటుకుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా వన్‌టౌన్ మార్కెట్ రోడ్‌లో ఉన్న ఎంసీపీఎస్ స్కూలులో సెకండరీ గ్రేడ్ టీచర్ దప్పు సురేఖ కొద్దినెలలుగా ప్రసూతి సెలవులో ఉన్నారు. ఆమెను వన్‌టౌన్‌లోని ఎంవీడీఎం ఉన్నతపాఠశాలలో టెన్త్ పరీక్షల ఇన్విజిలేషన్ విధుల్లో నియమించారు.

ఇన్విజిలేషన్‌కు ప్రతి పాఠశాల నుంచి టీచర్లను నియమిస్తారు. కొంతమంది టీచర్లను బోధనకు ఇబ్బంది రాకుండా ఉంచి, మిగిలిన వారికి బాధ్యతలు అప్పగిస్తారు. కానీ డీఈవో కార్యాలయంలో పరీక్షల విభాగానికి, మండల విద్యాశాఖాధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో కొన్ని పాఠశాలల్లో 90 శాతం మంది టీచర్లను విధుల్లో నియమించారు. పెదజాలారిపేట ప్రాథమిక పాఠశాలలో 240 మంది విద్యార్థులకు ఏడుగురు టీచర్లుండగా హెచ్‌ఎం మినహా మిగిలిన వారందరికి విధులు అప్పగించారు. అక్కయ్యపాలెం ఎన్జీవోకాలనీ ప్రాథమిక పాఠశాలలో 250మంది విద్యార్థులు, ఎనిమిదిమంది టీచర్లు ఉండగా ఇద్దరు మినహా హెచ్‌ఎంతో సహా ఆరుగురిని విధుల్లో నియమించారు. మిగిలిన ఇద్దరిలో ఒకరు ప్రసూతి సెలవు ముగించుకుని విధులకు వస్తారని చెబుతున్నారు. ఆమె రాకపోతే పాఠశాలను ఒక్కరే పర్యవేక్షించాలి. కలెక్టరేట్ దరి రెల్లివీధిలో 190 మంది విద్యార్థులు, ఆరుగురు టీచర్లుండగా ఐదుగురికి టెన్త్ పరీక్షల విధులు కేటాయించారు. గోపాలపట్నం బాలికల ఉన్నత పాఠశాలలో 30 మంది టీచర్లుండగా ఇద్దరికి మాత్రమే ఇన్విజిలేషన్ విధులు అప్పగించడం కొసమెరుపు.

ఎన్నికలకు రెడీ!

- యంత్రాంగం సన్నద్ధం
- నేడు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం
- జిల్లాలో మొత్తం ఓటర్లు 19.7 లక్షలు

విశాఖపట్నం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): సాధారణ ఎన్నికలకు శనివారం షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందన్న సమాచారంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఎన్నికల నిర్వహణకు ఇప్పటికే పలు రకాల చర్యలు తీసుకుంది. జిల్లాలో ఒక లోక్‌సభ, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా మొత్తం 19.7 లక్షలమంది ఓటర్లున్నారు. నామినేషన్లు దాఖలుచేసే వరకు ఓటరుగా నమోదుకు అవకాశం ఉంది. అందువల్ల మరికొంతమంది ఓటర్లుగా చేరుతారని అధికారులు అంచనా వేస్తున్నారు.

1,941 పోలింగ్ కేంద్రాలు

జిల్లాలో 1941 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసిన అధికారులు, 1,500 మంది ఓటర్ల కంటే ఎక్కువగా ఉన్న చోట మొత్తం 50 అనుబంధ పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఆరుగురు సిబ్బంది అవసరం కాగా, అదనంగా పది శాతం సిబ్బందిని రిజర్వులో ఉంచుతారు. దీంతో మొత్తం 14వేల మందికి ఎన్నికల విధులు కేటాయించనున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు వసతులు, ప్రధానంగా ర్యాంపులు ఏర్పాటు చేశారు. పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే దశలవారీగా శిక్షణ ఇస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే కోడ్‌అమల్లోకి వస్తుందని అధికారులు తెలిపారు.

ఆర్టీసీ సమ్మర్ ఆఫర్

- రానుపోను టికెట్లలో పది శాతం రాయితీ
- నేటి నుంచి అమలు - 6వ పేజీలో

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (శని)	6.10
సహరి (ఆది)	4.49

పంపకాలపైనే ఆశ!

ఓటర్లను ప్రలోభ పెడుతున్న వైసీపీ నాయకులు

- ఇప్పటికే దుస్తులు, కుక్కర్లు పంపిణీ
- తాజాగా నియోజకవర్గాల సమన్వయకర్తలతో ఐప్యాక్ బృందాలు భేటీ
- తాయిలాల పంపిణీపై దిశానిర్దేశం
- ఇప్పటి నుంచే వార్డులకు నగదు తరలించుకోవాలని సూచన

(విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి)

క్షేత్రస్థాయిలో ఈసారి పరిస్థితులు తమకు ఏమాత్రం అనుకూలంగా లేవని గ్రహించిన వైసీపీ నాయకులు... ఏదో విధంగా ఎన్నికల్లో నెగ్గాలని రకరకాల ఎత్తుగడలు వేస్తున్నారు. ఒకవైపు సోషల్ మీడియా ద్వారా విపక్షాలపై బురదజల్లే కార్యక్రమం కొనసాగిస్తూ, మరోవైపు ప్రత్యక్షంగా ఓటర్లను కలిసి తాయిలాలు పంచడం మొదలెట్టారు. ఈ విషయంలో నియోజకవర్గాల సమన్వయకర్తలకు ఐప్యాక్ బృందాలు దిశానిర్దేశం చేస్తున్నాయి.



ఎంపీపీ చిత్రంతో వున్న చీరలను పంపిణీ చేస్తున్న వైసీపీ నాయకులు (ఫైల్ ఫొటో)

సార్వత్రిక ఎన్నికలకు నేడో, రేపో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఎన్నికల్లో ఏ పార్టీ తరఫున ఎవరు పోటీ చేస్తున్నారనే దానిపై చాలావరకూ స్పష్టత వచ్చినప్పటికీ, కొన్ని స్థానాలకు అభ్యర్థులను అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఇదిలావుండగా వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనపై అన్నివర్గాల్లోనూ తీవ్ర వ్యతిరేకత ఉన్నట్టు సర్వేల్లో వెల్లడవుతోంది. ఈ విషయాన్ని ఆ పార్టీ తరఫున పోటీకి దిగుతున్న అభ్యర్థులు కూడా గుర్తించారు. దీనిపై వైసీపీ అధిష్ఠానానికి కూడా స్పష్టత ఉండడంతో నియోజకవర్గాల్లో సమన్వయకర్తలు / అభ్యర్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంతోపాటు, విజయం సాధించేందుకు అనుసరించాల్సిన కార్యాచరణను రూపొందించే బాధ్యతను ఐప్యాక్ బృందాలకు అప్పగించింది.

తాయిలాలతో సిద్ధం

ఇంతకాలం నియోజకవర్గాల వారీగా సేకరించిన సమాచారం ఆధారంగా ఏ అభ్యర్థి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి, లోటుపాట్లు, వాటిని ఎలా అధిగమించాలనే దానిపై ఐప్యాక్ ప్రతి నియోజకవర్గానికి ఒక నివేదిక తయారుచేసింది. ఎన్నికలకు పెద్దగా సమయం లేనందున ఇప్పటినుంచే కార్యాచరణ అమలుకు అభ్యర్థులను సమాయత్తం చేసే పనిలో ఐప్యాక్ బృందం నిమగ్నమైంది. ఈ క్రమంలోనే కొద్దిరోజులుగా నియోజకవర్గాల వారీగా అభ్యర్థులతో భేటీ అవుతున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఏయే వర్గాలను ఆకట్టుకోవాలి, అందుకోసం ఏంచేయాలి, కులాల వారీగా ఎన్ని ఓట్లున్నాయి, వారిని ఆకటుకునేందుకు ఎలాంటి మార్గాలు అనుసరించాలనే దానిపై అభ్యర్థులకు దిశానిర్దేశం చేస్తున్నాయి. ఇప్పటికే ప్రతి నియోజకవర్గం పరిధిలోనూ మహిళా ఓటర్లకు చీరలు, కుక్కర్లు పంపిణీ చేసినప్పటికీ, నోటిఫికేషన్ విడుదలైన తర్వాత నగదు/బహుమతులు నేరుగా అందజేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించినట్టు తెలిసింది.



కేకేరాజు చిత్రంతో వున్న బ్యాగుల పంపిణీ (ఫైల్‌ఫొటో)

వలంటీర్లకు కీలక పాత్ర

ఓటర్లకు తాయిలాల పంపిణీకి వలంటీర్లను పెద్దఎత్తున వినియోగించుకోవాలని ఐప్యాక్ బృందాలు నేతలకు స్పష్టం చేసినట్టు సమాచారం. వారి ద్వారా కచ్చితంగా పక్కాగా పని జరుగుతుందని, యూసీడీ సిబ్బంది సహకారం కూడా తీసుకోవాలని సూచించారని ... మిగతా 6వ పేజీలో

ఏఎంసీలో అమ్మకానికి ఉద్యోగాలు!

- 100 పోస్టుల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్
- కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానంలో పోస్టింగ్స్
- ఒక్కో ఉద్యోగానికి ఒక్కో రేటు
- రూ.లక్షన్నర నుంచి రూ.7 లక్షల వరకు వసూళ్లు
- చక్రం తిప్పుతున్న దళారులు
- తెరవెనుక కళాశాల ఉద్యోగులు



మహారాణిపేట, మార్చి 15:

వందేళ్ల చరిత్ర గల ఆంధ్ర వైద్య కళాశాలలో ఉద్యోగాలను కొందరు దళారులు, అధికారులు అంగట్లో అమ్మకానికి పెట్టారు. ఈ కళాశాలలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలో సుమారు వంద పోస్టులను భర్తీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇదే అదనుగా రంగంలోకి దిగిన దళారులు ఒక్కో పోస్టుకు ఒక్కో ధర నిర్ణయించి మరీ విక్రయించేస్తున్నారు. ఇందులో ఏఎంసీలోని ముగ్గురు ఉద్యోగులు కీలకంగా వ్యవహరిస్తున్నారని, వారికి ఉన్నతాధికారుల మద్దతు ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఆంధ్ర వైద్య కళాశాలలో క్లాస్ ఫోర్‌తో పాటు ఇతర విభాగాల్లో సుమారు వంద పోస్టులను కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేసేందుకు అధికారులు ఈనెల మొదటి వారంలో నోటిఫికేషన్ విడుదల చేశారు. మార్చి ఐదో తేదీ నుంచి ఏడో తేదీ వరకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం వంద పోస్టులకు 3,807 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆయా పోస్టుల భర్తీకి సంబంధించి ఎలాంటి రాత పరీక్ష నిర్వహించలేదు. కేవలం అకడమిక్ మార్కుల ఆధారంగా నియామకాలు చేపట్టేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

రంగంలోకి దళారులు

దీనిని అవకాశంగా మలుచుకునేందుకు ... మిగతా 6వ పేజీలో

మాట్లాడదాం రండి!

బండారు, గండి బాబ్జీలకు టీడీపీ అధిష్ఠానం పిలుపు

- బండారుతో వెలగపూడి, గణబాబు మంతనాలు
- బాబ్జీతో భేటీ అయిన శ్రీభరత్



బండారు ఇంటి వద్ద ఎమ్మెల్యేలు గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు

విశాఖపట్నం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పొత్తుల కారణంగా వచ్చే ఎన్నికల్లో టికెట్లు దక్కని టీడీపీ సీనియర్లు బండారు సత్యనారాయణమూర్తి, గండి బాబ్జీను బుజ్జగించేందుకు అధిష్ఠానం రంగంలోకి దిగింది. పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నేత బండారు సత్యనారాయణమూర్తిని హైదరాబాద్‌లోని అధినేత చంద్రబాబునాయుడు నివాసంలో భేటీకి రావాలని పిలుపువచ్చింది. పొత్తుల కారణంగా పెందుర్తి సీటు జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబుకు కేటాయించారు. దీంతో బండారు అసంతృప్తి వ్యక్తంచేయడం తోపాటు ఆయన అనుచరులు ఆందోళన నిర్వహించారు. ఈ నేపథ్యంలో అధిష్ఠానం రంగంలోకి దిగి బండారు సత్యనారాయణమూర్తితో చర్చించేందుకు నగరానికి చెందిన ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పి.గణబాబును పంపారు. ఇరువురు నాయకులు బండారుతో ఆయన నివాసం వెన్నెలపాలెంలో సమావేశమై చంద్రబాబు చెప్పిన పలు వివరాలు నివేదించారు. ఈ సందర్భంగా బండారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిసింది. పార్టీ అప్పగించిన ప్రతిచోటకు వెళ్లి అక్కడ నాయకులతో మాట్లాడడం, సమావేశాలు నిర్వహించానని గుర్తుచేశారు. తన వరకు చూస్తే ఇవే చివరి ఎన్నికలని పేర్కొంటూ ఇప్పటివరకు తనతోపాటు కుమారుడు, కుటుంబంమొత్తం పార్టీకే పని చేశామన్నారు. ఈ దశలో బండారుకు వెలగపూడి, గణబాబు సర్దిచెప్పే ప్రయత్నంచేసి శనివారం హైదరాబాద్ వెళ్లాలని కోరారు. అయితే తన అనుచరులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని చెప్పినట్టు తెలిసింది. కాగా విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నుంచి వంశీకృష్ణ శ్రీనివాస్‌కు కేటాయించారు. అనకాపల్లి జిల్లా మాడుగుల సీటు పైలా ప్రసాదరావుకు ఇచ్చారు. దీంతో ఖిన్నుడైన టీడీపీ దక్షిణ ఇన్‌చార్జి ... మిగతా 6వ పేజీలో

నేడు కాంగ్రెస్ బహిరంగ సభ

'సేవ్ విశాఖ- సేవ్ స్టీల్‌ప్లాంట్' నినాదంతో ఉక్కు తృష్ణా మైదానంలో నిర్వహణ

హాజరుకానున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల



స్టీల్‌ప్లాంట్ తృష్ణా మైదానంలో బహిరంగ సభకు ఏర్పాట్లు

విశాఖపట్నం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జోరు పెంచుతోంది. కేడర్‌ను సమాయత్తం చేసే చర్యల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సభలు నిర్వహిస్తోంది. ఈ మేరకు శనివారం విశాఖలో భారీ బహిరంగసభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉక్కు నగరంలోని తృష్ణా మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖఅతిథిగా హాజరుకానున్నారు. ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు మాణిక్యం ఠాకూర్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతోపాటు సీడబ్ల్యూసీ సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, కేంద్ర మాజీ మంత్రులు పల్లంరాజు, జేడీ శీలం, మాజీ ఎంపీ కేవీ రామచంద్రరావు, ఇతర ముఖ్య నాయకులు హాజరుకానున్నారు. కాగా దీనికి 'న్యాయసాధన సభ' అని పేరు పెట్టినట్టు నాయకులు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు సంబంధించి కాంగ్రెస్ డిక్లరేషన్‌ను సభలో ప్రకటించనున్నారు. కాగా ప్రత్యేక విమానంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఇతర ముఖ్యనేతలు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి సాయంత్రం నాలుగు గంటలకు సభా ప్రాంగణానికి చేరుకుంటారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో భారీ ఎత్తున స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. ఎయిర్‌పోర్టు నుంచి సభా ప్రాంగణం వరకు భారీ ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సభకు సుమారు 70 వేల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ఉత్తరాంధ్రలోని పార్టీ నేతలు, ఇన్‌చార్జులకు బాధ్యతలను అప్పగించారు. ఒక్కో నియోజకవర్గం నుంచి కనీసం రెండు వేల మందిని తీసుకురావాలని నిర్దేశించారు. కాగా సభా ఏర్పాట్లను శుక్రవారం సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేశ్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్జపర్తి శ్రీనివాసరావు, ఏపీసీసీ వైస్ ప్రెసిడెంట్ వేగి వెంకటేశ్, స్టేట్ యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లక్కరాజు రామారావు, విశాఖ నగర పార్టీ అధ్యక్షుడు గోవింద్, అధికార ప్రతినిధి జెర్రిపోతుల ముత్యాలు తదితరులు పరిశీలించారు.

ప్రాణం తీసిన గతుకుల రోడ్డు

- కేజేపురం జంక్షన్ వద్ద గోతులను తప్పించే క్రమంలో అదుపు తప్పిన ద్విచక్ర వాహనం
- వెనుక నుంచి వస్తున్న సిమెంట్ లారీ ఢీ
- ఎడమవైపునకు భర్త, కుడివైపునకు పడిపోయిన భార్య
- మీద నుంచి లారీ వెళ్లడంతో మహిళ అక్కడికక్కడే మృతి
- సొంతూరు ఎం.కోటపాడు
- గాజువాకలో బంధువుల ఇంట ఫంక్షన్‌కు హాజరై తిరిగి వస్తుండగా ప్రమాదం



సంఘటన స్థలం వద్ద అధ్వానంగా వున్న రోడ్డు, ప్రమాదానికి కారణమైన లారీ, వస్త్రం కప్పిన మృతదేహం



మృతురాలు గోల్కొండ సత్యవతి (ఫైల్ ఫొటో)

మాడుగుల రూరల్, మార్చి 15: అధ్వానంగా వున్న రహదారుల నిర్వహణలో వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం మరో నిండు ప్రాణాన్ని బలిగొన్నది. భార్యాభర్తలు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా, రోడ్డుపై వున్న గోతులను తప్పించే క్రమంలో వెనుక నుంచి వస్తున్న సిమెంట్ లోడు లారీ బలంగా ఢీకొన్నది. దీంతో భర్త ఎడమ వైపునకు, భార్య కుడివైపునకు పడిపోయారు. ఈ క్రమంలో లారీ ఆమె మీదుగా దూసుకుపోయింది. దీంతో అక్కడికక్కడే మృతిచెందింది. మాడుగుల మండలం కేజేపురం జంక్షన్ వద్ద శుక్రవారం ఉదయం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి ఎస్‌ఐ దామోదరనాయుడు తెలిపిన వివరాలిలా వున్నాయి.

అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం ఎం.కోటపాడు గ్రామానికి చెందిన గోల్కొండ ఈశ్వరరావు, సత్యవతి(45) దంపతులు. ఈశ్వరరావు కుల వృత్తిపై (బార్బర్ షాపు) ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గురువారం విశాఖ నగరంలోని గాజువాక ప్రాంతంలో బంధువుల ఇంటిలో శుభకార్యానికి హాజరుకావడానికి భార్యభర్తలు ద్విచక్ర వాహనంపై వెళ్లారు. శుక్రవారం ఉదయం తిరిగి ఎం.కోటపాడు బయలుదేరారు. సుమారు ఏడున్నర ... మిగతా 6వ పేజీలో

మహిళల వెయిట్ లిఫ్టింగ్‌లో ఏయూకు పతకాలు

విశాఖపట్నం (స్పోర్ట్సు), మార్చి 15: జాతీయ మహిళల వెయిట్ లిఫ్టింగ్ టోర్నీలో ఏయూకు ప్రాతినిధ్యం వహించిన పల్లవి, శ్రీలక్ష్మి పతకాలు సాధించారు. ధర్మశాలలో జరిగిన అంతర్ వర్సిటీ ఈ టోర్నీలో పల్లవి స్వర్ణ పతకం, శ్రీలక్ష్మి రజతం సాధించారు. అలాగే, అరుణాచల్‌ప్రదేశ్‌లో జరిగిన ఖేలో ఇండియా యూనివర్సిటీల టోర్నీలోనూ పల్లవి, శ్రీలక్ష్మిలు చెరో రజత పతకం సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏయూ వైస్ చాన్సలర్ ఆచార్య పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి తన చాంబర్‌లో వీరిద్దరినీ సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, వ్యాయామ విద్య క్రీడాశాస్త్రం సంచాలకులు ఆచార్య ఎస్.విజయ్‌మోహన్, విభాగాధిపతి డాక్టర్ పల్లవి, పతకాల విజేతలకు కోచ్‌గా వ్యవహరించిన సీహెచ్.రాము, మేనేజర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్- 1 స్ర్కీనింగ్ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు: జేసీ

మహారాణిపేట, మార్చి 15: జిల్లాలో ఈ నెల 17వ తేదీన జరిగే గ్రూప్- 1 స్ర్కీనింగ్ పరీక్షకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ కె.మయూరి అశోక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 35 పరీక్ష కేంద్రాలలో 19,664 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్టు చెప్పారు. ఈనెల 17న పేపర్ -1 ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, పేపర్- 2 మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు జరుగుతుందన్నారు. పరీక్షకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనపై అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.

మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్‌కు ఘన సత్కారం



సత్కరిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

అక్కయ్యపాలెం, మార్చి 15 : గత నెలలో హైదరాబాద్ బాలయోగి స్టేడియం లో జరిగిన 5వ మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌లో విజేతగా నిలిచిన దొడ్డి దేవుళ్ల (74)ను పోర్టు స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడు తూ దేవుళ్ల 5కే, 10కే, 1500 మీటర్ల పరుగులో ఆలిండియా స్థాయిలో రెండు, స్వర్ణం, ఒక వెండి పతకాలు గెలుపొందారని చెప్పారు. అటువంటి ఆయనను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని కోరారు. సన్మాన గ్రహీత దేవుళ్ల మాట్లాడుతూ తాను 60 ఏళ్లలో ఆరోగ్యం కోసం పోర్టు స్టేడియంలో ప్రారంభించిన పరుగు తన జీవితాన్నే మార్చేసిందన్నారు. ఏ పోటీలో పాల్గొనా పతకాలు సాధిస్తున్నట్లు చెప్పారు.

ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

డాబాగార్డెన్స్, మార్చి 15: ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ జయంతి పురస్కరించుకుని డాబాగార్డెన్స్ శ్రీ కాశ్యప్ విద్యానికేతన్ పాఠశాలలో వినూత్న రీతిలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. దేశభక్తి, ఆరోగ్యం, పర్యావరణం, విశాఖపట్నం రైల్వేస్టేషన్, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, డ్రైనేజీ సిస్టమ్, పాఠశాలలో ఆధునిక బోధన పద్ధతులతో కూడిన ఆకృతాల నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు 250 ప్రాజెక్టులు 400 మంది పిల్లలు కేవలం పది మంది మెంటర్స్ సహాయంతో చేశారన్నారు. ఇలాంటి ప్రదర్శనలతో పిల్లల్లో నైపుణ్యం పెరుగుతుందన్నారు. డాబాగార్డెన్స్, రెడ్నంగార్డెన్స్ అస్సెంగార్డెన్స్ తదితర ప్రాంతాల్లో ప్రజలు ఈ సైన్స్ ఫెయిర్‌ను సందర్శించారని తెలిపారు.

'విష్ణుకుమార్‌రాజు గెలుపునకు కృషి'

అక్కయ్యపాలెం, మార్చి 15 : ఉత్తర నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజును గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాలనాయుడు, 45వ వార్డు టీడీపీ అధ్యక్షుడు భరణికాన రాజు తెలిపారు. ఈ మేరకు నరసింహనగర్ లోని పార్టీ కార్యాలయంలో శనివారం కార్యకర్తలు, నాయకులతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న విష్ణుకుమార్ రాజును అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతిఒక్కరూ శ్రమించాలని కార్యకర్తలకు సూచించారు.

బీజేపీ వైఫల్యాలపై సదస్సు రేపు

డాబాగార్డెన్స్, మార్చి 15: బీజేపీ వాగ్దానాల వైఫల్యాలు అన్న అంశంపై ఈ నెల 17న అంబేద్కర్ భవన్‌లో సదస్సు నిర్వహించనున్నట్లు భారత్ బచావో వైస్ చైర్మన్ గూడూరు మహాలక్ష్మి తెలిపారు. శుక్రవారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రామాటాకీస్ వద్దనున్న అంబేద్కర్ భవన్‌లో సాయంత్రం ఐదు గంటలకు సదస్సు ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకరరావు, జాతీయ ఉపాధ్యక్షులు ఎం.ఎఫ్.గోపినాథ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎస్.ఆర్.వేమన, కార్యదర్శి పొన్నాడ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి శరత్, వేణుమాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి ఎందుకు ఓటు వేయాలి?

▸ తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు అనంతలక్ష్మి

మహారాణిపేట, మార్చి 15: అధికార వైసీపీకి రానున్న ఎన్నికల్లో ఎందుకు ఓటు వే యాలని తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఎస్. అనంత లక్ష్మి ప్రశ్నించారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద 'జగన్‌ను ఎందుకు నమ్మాలి, ఎందుకు ఓటు వేయాలి' అనే పేరుతో మాస్కులు ధరించి వినూత్నంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూకబ్జాలకు పాల్పడ్డారన్నారు. రాష్ట్రానికి రాజధానిలేకుండా చేశారన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయారన్నారు. మద్యపాన నిషేధం అమలు అటకెక్కిందన్నారు. ఇసుక దోపిడీకి పాల్పడారన్నారు. గంజాయితో డ్రగ్స్ నిలయంగా రాష్ట్రాన్ని మార్చారన్నారు. భూమి రేట్లు పెంచి రిజిస్ట్రేషన్ చార్జీలు ఇష్టానుసారం వసూలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని అత్యాచార ఆం ధ్ర ప్రదేశ్‌గా మా ర్చారన్నారు. ఇలా ఇన్ని అరాచాకాలతో ఇబ్బంది పెడుతున్న వైసీపీకి ప్రజలు ఎందుకు ఓటు వేయాలని ఆమె



ఎన్టీఆర్ వి గ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న తెలుగుమహిళలు

నిలదీశారు. ఈ సమావేశంలో తెలుగుమహిళలు రామలక్ష్మి, కమలమ్మ, గోవిందమ్మ, రాణీ శ్యామల, వెంకట లక్ష్మి, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

గ్లకోమాపై అవగాహన ర్యాలీ

సీత మ్మ ధార, మార్చి 15: ప్రపంచ గ్లకోమా అవగాహన వారోత్సవాల్లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు

ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎంహెచ్‌వో పి.జగదీశ్వరరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి ఆవరణలో వైద్య విద్యార్థులు కంటి ఆకారంలో ఆకృతిని ప్రదర్శించారు. ఆసుపత్రి నుంచి సత్యం జంక్షన్ మీదుగా తిరిగి రామాటాకీస్ కూడలి, ఆసుపత్రి వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా నేత్ర వైద్యశాల ఇన్‌చార్జి సూపరింటెండెంట్ టి.జ్యోతిర్మయి మాట్లాడుతూ గ్లకోమా వ్యాధిపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యతల వైద్యులపై ఉందన్నారు. వైద్య విద్యార్థులు బ్రోచర్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రమణ, ప్రేమలత, పద్మావతి, వాణిశ్రీ, సౌజన్య, శ్రీలక్ష్మి, పీఎంఓలు ఉమా శ్రీనివాస్, సురేష్, సుబ్బలక్ష్మి, సుజాత, వైద్య విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

భవిష్యత్ నాయకత్వం దృష్టి

మురళీనగర్, మార్చి 24 ; మురళీనగర్ వాకర్స్‌క్లబ్‌కు భవిష్యత్తు నాయకుల అవసరాన్ని గుర్తించి ఆ దిశగా యువతని ప్రోత్సహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు వాకర్ పల్లా.చంద్రమౌళి పేర్కొన్నారు. శుక్రవారం పార్కు సభా ప్రాంగణంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో 15 మందికి కొత్త సభ్యత్వం అందించారు. పార్కులు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాకర్స్‌క్లబ్‌ల్లో రిటైర్డ్ అయిన ఉద్యోగులు, వయసు మళ్లిన వారు మాత్రమే చేయాల్సిన పనిగా యువత భావించకూడదని సూచించారు. సభ్యత్వాల ద్వారా ఆర్థికంగా రూ.75వేల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి పి.చెల్వరాజు, కోశాధికారి కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

'కాపులకు న్యాయం చేయాలి'

సీతంపేట, మార్చి 15: రానున్న ఎన్నికల్లో కాపులకు చాలా అన్యాయం జరుగుతోందని, విశాఖ జిల్లాలో గతంలో రెండు నియోజకవర్గాలకు కాపులకు టికెట్లు ఇస్తే, నేడు ఒక్క సీటు కేటాయించని దుస్థితిని ప్రధాన పార్టీలు తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీలు తీసుకువచ్చాయని కాపుసేన గౌరవ అధ్యక్షుడు బండారు నారాయణమూర్తి విచారం వ్యక్తంచేశారు. ద్వారకానగర్‌పౌరగ్రంథాలయంలో శు క్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి విశాఖ, అనకాపల్లి జిల్లాలోనూ ప్రధాన పార్టీలు కాపులను విస్మరించాయన్నారు.ఉమ్మడి విశాఖ జిల్లాలో మొత్తం పదిలక్షల మంది కాపులున్నారని, దామాషా ప్రకారం కాపులకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. భీమిలి నియోజకవర్గ సీటుకాపులకు కేటాయించాలన్నారు. సమావేశంలో కాపు నాయకులు ఎన్‌ఆర్‌ఐ ఆసుపత్రి సీఈఓ చంద్రమౌళీశ్వరరావు, కాపు జేఏసీ యూత్ అధ్యక్షుడు మద్దింశెట్టి సురేశ్, కాపు సేన నాయకులు దాసరి రాధకృష్ణ, లంక భాస్కర్‌రావు, కేవీవీ సత్యనారాయణపాల్గొన్నారు.

ఏయూ హాస్టల్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

అక్కయ్యపాలెం, మార్చి 15 : ఆంధ్రాయూనివర్శిటీలోని హాస్టల్‌లో రోజువారీ కూలీలుగా పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంతకుమార్ మంత్రి బొత్స సత్యనారాయణను కోరారు. గత పదేళ్ల నుంచి చాలీ చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి 28 రోజుల పని విధానాన్ని అమలు చేసి, 2018లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అక్కయ్యపాలెం, మార్చి 15: నిర్వహణ పనులు చేపడుతున్నందున శనివారం ఉద యం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నటేకట ఏపీఈపీడీసీఎల్ ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు. ముస్లిం తాటిచెట్లపాలెం, ఏఎస్సార్‌నగర్, వైఎస్సార్ నగర్, చిట్టిబాబు కాలనీ, సంతోషిమాత కాలనీ, అబిద్‌నగర్, ఎన్‌జీఓస్ కాలనీ, టిడ్కో ఇళ్ల పాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదన్నారు.

కూటమి విజయం చారిత్రక అవసరం

▸ జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్



మాట్లాడుతున్న పీతల మూర్తియాదవ్

సీతంపేట, మార్చి 15: వైసీపీ అరాచక పాలననుంచి విముక్తికి రానున్న ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి విజయం చారిత్రక అవసరమని జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ పేర్కొన్నారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీపాలనలో సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే, ప్రకృతి సంపద, ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్నారన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని ఆవేదన వ్య క్తం చేశారు. ఈ సమయంలో ప్రజలు రాష్ట భవిష్యత్తు కోసం జనసేన, టీడీపీ, బీజేపీలు ఆలోచన సాగించి ఉమ్మడిగా పోటీ చేస్తున్నట్టు చెప్పారు. వైసీపీ పాలన కొనసాగితే, రాష్ట్రం మరింత నాశనం అవుతుందన్నారు. భవిష్యత్ తరాలకు వనరులు దూరమవుతాయన్నారు. అలాగే, టీడీపీ, జనసేన, బీజేపీ సంయుక్తంగా టికెట్ల కేటాయింపులో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ బీసీ వర్గాలు, ఉన్నత విద్యా వంతులకు స్థానం కల్పించినట్టు చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో నాలుగు సీట్లు జనసేనకు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు అరాచక జగన్ పాలనకు జనానికి మధ్య జరుగుతున్న యుద్ధమని ఆయన అభివర్ణించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి వైపు నడుస్తుందన్నారు.

ఘనంగా శ్రీదుర్గాదేవి కలశ తిరువీధి ఉత్సవం



కలశ తిరువీధి ఉత్సవంలో భక్తులు

డాబాగార్డెన్స్, మార్చి 15: జీవీఎంసీ 31వ వార్డు కృష్ణాగార్డెన్స్‌లోని దుర్గాదేవి అమ్మవారి ఆలయ శిఖర ప్రతిష్ఠాపనలో బాగంగా శుక్రవారం సాయంత్రం తిరువీధి ని ఘనంగా నిర్వహించారు. సారిపల్లి మహేశ్ సారథ్యంలోని కృష్ణాగార్డెన్స్ ప్రేమ సమాజం రోడ్డు శారదా స్ట్రీట్ ప్రాంతాల్లోని కలశ తిరువీధి కార్యక్రమాన్ని నిర్వహించారు.మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించారు. ఆలయ శిఖరంను శనివారం ప్రతిష్ఠించనున్నారు.

అల్లిపురం, మార్చి 15: వెంకటేశ్వరమెట్ట వద్దనున్న శ్రీసాయి దుర్గాగణపతి ఆలయంలో దేశ శ్రేయస్సు కోరుతూ శుక్రవారం మహిళలు సామూహికంగా ఆధ్యాత్మిక సేవాసంస్థ స్వవంతి మాతృమండలి నిర్వాహకురాలు ఆర్.వి. సూర్యకుమారి సారథ్యంలో శ్రీ విష్ణు సహస్రనామ, శ్రీలలితా సహస్రనామ స్తోత్రం, గోవింద నామ సంకీర్తన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్ భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆలయ కమిటీ సభ్యులు పద్మ, సుజాత, సీతమ్మ తదితరులు సహాయసహకారాలు అందించారు.

'అడ్డుగోలు ప్రమోషన్లపై చర్యలు తీసుకోవాలి'

జగదాంబ కూడలి, మార్చి 15: జీవీఎంసీ నీటిసరఫరా, యూజీడీ అడ్డగోలు నియామకాలు, ప్రమోషన్లలపై చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు కమిషనర్ సాయికాంత్ వర్మకు వినతి పత్రం అందజేశారు. అప్కాస్ ద్వారా ఉద్యోగ నియామకాలు చేపట్టిన నేపథ్యంలో 2013 తర్వాత చనిపోయిన, రిటైర్ అయిన కార్మికుల వివరాలు, బిడ్డలకు ఔట్ సోర్సింగ్, ఉపాధి కల్పనలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలకు కృషి

▸ కలెక్టర్ మల్లికార్జున, జేసీ అశోక్

మహారాణిపేట, మార్చి 15: ఎన్నికలను పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణలో నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఎ. మల్లికార్జున కోరారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వెబ్ ద్వారా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన రోజునుంచి ఉద్యోగులు అంతా విధులకు సిద్ధంగా ఉండాలన్నారు. షెడ్యూల్‌కు ముందే అవసరమైన పనులు పూర్తి చేయాలన్నారు. ప్రతీ అభ్యర్థి ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, డీఆర్‌వో కె. మోహన్‌కుమార్, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు కమిషనరేట్‌లో సమీక్ష

పోలీసు కమిషనరేట్‌లో పోలీసు కమిషనర్ ఎ. రవి శంకర్ అయ్యనార్ ఆధ్వర్యంలో ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ జాబితా, పోలింగ్ స్టేషన్లలో సీసీటీవీల ఏర్పాటు, ఇతర ముందస్తు చర్యలపై చర్చించారు. ఈసమావేశంలో డీసీపీలు, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలి: జేసీ

జగదాంబ కూడలి: ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి అధికారులంతా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. తూర్పునియోజవర్గ అధికారిక బృందాలతో శుక్రవారం జోన్- 4 కార్యాలయం సమావేశమందిరంలో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లోఅప్రమత్తంగా పనిచేయాలన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల స్వాడ్, ఫ్లయింగ్ స్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్ , వీడియోసర్వెలెన్స్ మోడ్ ఆఫ్ కాండాక్టు బృందాలు పాల్గొన్నాయి.



మాట్లాడుతున్న జేసీ మయూర అశోక్



ఉత్తర నియోజకవర్గ సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అఖిల

ఎన్నికలకు సమాయత్తం

సీతమ్మధార: రానున్న ఎన్నికలు పక్కాగా సమాయత్తమవుతున్నట్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఉత్తర నియోజకవర్గ ఎన్నికల అధికారి డి.అఖిల తెలిపారు. సీతమ్మధారలోని అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో శు క్రవారం ఆమె ఎన్నికలకు సం బంధించి పనుల పర్యవేక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నామినేషన్ ప్రకియ మరో రెండు రోజుల్లో ప్రారంభంకానుందన్నారు. ఎన్నికల క మిషన్ శనివారం మధ్యాహ్నం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు సమాచా రం వచ్చినట్టు చెప్పారు. ఆ వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండెక్ట్ అనేది ప్రారంభమవుతుందన్నారు. కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ఏడు బృందాలు ఏర్పాటు చేసి నిబంధనల అమలు బాధ్యతలు అప్పగిస్తారన్నారు. దీంతో ముగ్గురు ఏఆర్‌ఓలు, ఎన్నికల సిబ్బందికి సూచనలు చేసి ఎన్నికల ప్రక్రియ సహజవుగా సాగేవిధంగాపనులు చేపడుతామన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించినట్టు చెప్పారు. ఉత్తర నియోజకవర్గంలో 272 పోలింగ్ బూతులు ఏర్పాటు చేశామన్నారు. వీటితోపాటు మరో మూడు అత్యవసర పరిస్థితికి వీలుగా పో లింగ్ బూతులను సిద్ధంచేశామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్, విద్యుత్, సీసీ కెమెరాలు, వీలుచైర్లు తదితర ఏర్పాటుచేసేలా చర్యలు చేపడుతునమన్నారు. ఒక పోలింగ్ బూత్‌లో 1500 మంది ఓటర్లు ఓటు వేయవచ్చన్నారు. సమస్యాత్మకమైన పోలింగ్ బూ త్‌లు లేకుండా చర్యలు పోలీసు వ్యవస్థను పటిష్ఠం చేయడం, రౌడీషీటర్లు, మరికొందరిపై బైండోవర్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

భీమిలి నుంచి పోర్టు వరకు మడ అడవుల పెంపకం

▸ పోర్టు చైర్మన్ డాక్టర్ అంగముత్తు

విశాఖపట్నం, మార్చి 15: భీమిలి నుంచి విశాఖపట్నం పోర్టు ప్రాంతం వరకు మడ అడవులు పెంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు విశాఖపట్నం పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు వెల్లడించారు. బీచ్ కోతను నివారించేందుకు ఇదొక ప్రయత్నమన్నారు. సీ హార్స్ జంక్షన్ నుంచి పోర్టు పరిపాలనా భవనం వరకు సుందరీకరణ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన సీ హార్స్ ప్రతిమలస్థానే కొత్తవి, వాటి చుట్టూ వాటర్ ఫౌంటైన్ ఫౌంటెన్ ఏర్పాటు చేశామన్నారు. గ్రీన్ పోర్టుగా మార్చాలని గత ఏడాది నిర్ణయించామని, దీంతో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని నగర వాసులకు అందించే సంకల్పంతో సుందరీకరణ పనులు చేశామన్నారు. జీవీఎంసీతో పోర్టు అనుసంధానమయ్యే అన్ని ప్రదేశాల్లోను పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసే లా పనులు చేపడుతున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్



సుందరీకరణ పనులను ప్రారంభించిన పోర్టు చైర్మన్

ఎ.మల్లికార్జున, జీవీఎంసీ అదనపు కమిషనర్ కేఎస్ విశ్వనాథన్, పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దుబే, విభాగాధిపతులు పాల్గొన్నారు.

సంత్రాగచ్చి, మహబూబ్‌నగర్ మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, మార్చి 15: విశాఖ మీదుగా సంత్రాగచ్చి, మహబూబ్‌నగర్ మధ్య ప్రత్యేక రైళ్లను ప్రవేశపెడుతున్నట్టు సీనియర్ డీసీఎం ఏ కే.త్రిపాఠి తెలిపారు. 08845 నంబరు గల రైలు ఈనెల 18, 25వ తేదీల్లో మధ్యాహ్నం 12.50 గంటలకు సంత్రాగచ్చిలో బయలుదేరి మర్నాడు తెల్లవారుజాము 1.40 గంటలకు విశాఖ, సాయంత్రం 6.00 గంటలకు మహబూబ్‌నగర్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08846 నంబరు గల రైలు ఈనెల 19, 26వ తేదీల్లో రాత్రి 8.20 గంటలకు మహబూబ్‌నగర్‌లో బయలుదేరి మర్నాడు ఉదయం 11.00 గంటలకు విశాఖ, అర్ధరాత్రి 12.15 గంటలకు సంత్రాగచ్చి చేరుతుంది. ఈ సర్వీసులకు రెండు సెకెండ్ ఏసీ, ఎనిమిది థర్డ్ ఏసీ ఎకానమీ, నాలుగు స్లీపర్, నాలుగు జనరల్ సెకెండ్ క్లాసు, ఒక సెకెండ్ క్లాసు కమ్ లగేజి కమ్ దివ్యాంగుల కోచ్‌లు అందుబాటులో ఉంటాయి.

చిలకలూరి పేట సభ విజయవంతం చేయాలి

▸ టీడీపీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్



మాట్లాడుతున్న శ్రీభరత్

మహారాణిపేట, మార్చి 15: చిలకలూరిపేట బొప్పుడి వద్ద ఈ నెల 17తేదీన టీ డీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఎం. శ్రీభరత్ కోరారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాణ్ ఈ సభకు హాజరుకానున్నరన్నారు. ప్రతీ ఒక్కరు ఈసభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాను దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్తగా విధులు నిర్వర్తిస్తున్నట్లు చెప్పారు. దక్షిణ నియోజకవర్గ కార్యకర్తలకు అండగా ఉంటానని, ఎవరికి ఎలాంటి సమస్యవచ్చినా తనను సంప్రదించాలనికోరారు. సమావేశంలో జనసేన నా యకుడు వంశీకృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వంశీకృష్ణకు పూర్తి మద్దతు

మహారాణిపేట: దక్షిణ నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్‌కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్టు శ్రీభరత్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొత్తులో భాగంగా టీడీపీ సౌత్ ఇన్‌చార్జిగా ఉన్న గండిబాబ్జీకి టికెట్టు రాకపోవటంతో ఆయన తీవ్ర నిరాశ చెందారన్నారు. ఆయన సౌత్ ఇన్‌చార్జిగా కొనసాగేలా తనతో మాట్లాడుతున్నట్టు చెప్పారు. రానున్న ఎన్నికల్లో వంశీ కృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ శనివారంనుంచి ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. కూటమి అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలువనున్నట్టు ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసమావేశంలో పలవురు నాయకులు కార్యకర్తలున్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో మహిళలకు భరోసా

మద్రిపాలెం: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో మహిళలకు అన్ని విధాలుగా భరోసా కల్పిస్తాయని ఆ పార్టీ విశాఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి పొలమరశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం 53వ వార్డు పరిధి మద్రిపాలెం జాకీర్‌హుస్సేన్‌నగర్‌లో బాబు ష్యూరిటీ -భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరప త్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక వృద్ధికి, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమ్మర్ ఆఫర్

ద్వారకాబస్‌స్టేషన్, మార్చి 15: ప్రజా రవాణా శాఖ (పీటీడీ) దూరప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులకు సమ్మర్ ఆఫర్‌ను ప్రకటించింది. ఒకేసారి రానుపోను టికెట్లు బుక్ చేసుకుంటే మొత్తం చార్జీలో పది శాతం రాయితీ ఇవ్వనున్నట్టు ప్రకటించింది. ఈ ఆఫర్ శనివారం నుంచి అమల్లోకి వస్తుందని అధికారులు ప్రకటించారు. దూరప్రాంతాలైన హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, చెన్నై, బెంగళూరు, భీమవరం, కడప, ఖమ్మం వెళ్లే ఏసీ, నాన్ ఏసీ సర్వీసులకు ఆఫర్ వర్తిస్తుందన్నారు. గరుడ, గరుడ ప్లస్, అమరావతి, నైట్‌రైడర్, సూపర్‌లగ్జరీ, సూపర్ డీలక్స్, అల్ట్రా డీలక్స్ వంటి సర్వీసులకు టికెట్ రిజర్వ్ చేసుకుని రాయితీ పొందవచ్చునన్నారు. ఆన్‌లైన్, ఆథరైజ్డ్ ఏజెన్సీలు, పీటీడీ రిజర్వేషన్ కౌంటర్లలో టికెట్లు తీసుకోవచ్చని విశాఖ రీజనల్ మేనేజర్ అంధవరపు అప్పలరాజు తెలిపారు.

పంపకాలపైనే ఆశ!

... 5వ పేజీ తరువాయి

చెబుతున్నారు. అంతేకాకుండా పార్టీలో బాగా నమ్మకస్తుల ద్వారా బహుమతులు, డబ్బు పంపిణీ చేపట్టేందుకు వీలుగా ఏర్పాట్లు చేసుకోవాలని అభ్యర్థులకు సూచించినట్టు సమాచారం. షెడ్యూల్ విడుదలైన తర్వాత పోలీసు తనిఖీలు, ప్రతిపక్షాల నిఘా ఉంటుందని, ఈ నేపథ్యంలో పంపిణీకి సంబంధించిన నగదు/బహుమతులను ఇప్పటినుంచే వార్డులకు తరలించాలని కూడా నిర్దేశించారని కొందరు వైసీపీ నేతలే చెబుతున్నారు. ఐప్యాక్ బృందాల ఆదేశాలు, సూచనల నేపథ్యంలో వైసీపీ అభ్యర్థులు ఓటర్లకు తాయిలాల పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నట్టు సమాచారం. ఆత్మీయ సమావేశాల పేరిట తాయిలాలు పంపిణీకి రంగం సిద్ధం చేస్తున్నారని తెలిసింది.

ఏఎంసీలో అమ్మకానికి ఉద్యోగాలు!

... 5వ పేజీ తరువాయి

దళారులు రంగంలోకి దిగారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని అభ్యర్థుల్లో ఆశలు రేకెత్తించారు. పోస్టును బట్టి రేటును నిర్ణయించి, వసూలుకు తెగబడ్డారు. ఒక్కో కాంట్రాక్టు పోస్టుకు సుమారు రూ.6 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు, అవుట్ సోర్సింగ్ పోస్టుకు రూ.3 లక్షల నుంచి రూ. నాలుగు లక్షల వరకు రేటు నిర్ణయించారు. ఇప్పటికే చాలామంది నుంచి డబ్బు వసూలు చేసినట్టు తెలిసింది. అంతేకాదు క్లాస్‌ఫోర్ వాచ్‌మెన్ పోస్టులకు కూడా సుమారు రూ.లక్షన్నర చొప్పున వసూలు చేశారని సమాచారం.

దందాలో ఏఎంసీ ఉద్యోగులు

ఉద్యోగాల అమ్మకాల వ్యవహారంలో వైద్య కళాశాలకు చెందిన ముగ్గురు ఉద్యోగులు కూడా ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ వసూళ్లకు వైద్య కళాశాలకు చెందిన ఉన్నతాధికారుల ప్రోద్బలం ఉందనే విమర్శలున్నాయి. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి, ఉద్యోగాల ఎంపికను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని పలువురు అభ్యర్థులు కోరుతున్నారు.

మాట్లాడదాం రండి!

... 5వ పేజీ తరువాయి

గండి బాబ్జీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో అప్రమత్తమైన అధిష్ఠానం, వెంటనే బాబ్జీతో మాట్లాడాలని విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్‌కు సూచించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం బాబ్జీతో శ్రీభరత్ భేటీ అయ్యారు. పొత్తుల కారణంగా సీటు దక్కలేదని, దక్షిణ ఇన్‌చార్జిగా కొనసాగాలని సూచించారు. పార్టీపరంగా ప్రాధాన్యత ఉంటుందని చెబుతూ శనివారం విజయవాడ రావాలని కోరారు. అధినేత, పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌ను కలిసి మాట్లాడాలని సూచించారు. బాబ్జీ కూడా తన అనుచరులతో మాట్లాడి ఏ విషయం చెబుతానని, ఇందుకోసం ఒక రోజు సమయం కావాలని కోరారు.

ప్రాణం తీసిన గతుకుల రోడ్డు

... 5వ పేజీ తరువాయి

గంటల సమయానికి వడ్డాది-పాడేరు ఆర్అండ్‌బీ రోడ్డులో కేజేపురం జంక్షన్ వద్దకు చేరుకున్నారు. ఇక్కడ రహదారి మొత్తం గోతులు ఏర్పడి పూర్తిగా ఛిద్రమైంది. గోతులను తప్పించే క్రమంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పింది. ఇదే సమయంలో ఎలమంచిలి ప్రాంతంలోని ఒక కంపెనీ నుంచి సిమెంట్ లోడుతో అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టుకు వెళుతున్న లారీ ఢీకొన్నది. దీంతో వాహనం నడుపుతున్న ఈశ్వరరావు ఎడమవైపునకు పడిపోగా, వెనకు కూర్చున్న సత్యవతి కుడివైపును పడిపోయింది. క్షణాల్లో లారీ ఆమె మీద నుంచి వెళ్లడంతో శరీరం మొత్తం నుజ్జునుజ్జయి సంఘటన స్థలంలోనే మృతిచెందింది. ఈశ్వరరావు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో మృతురాలి కుమారుడు శివశంకర్ (గ్రామ వలంటీరు) ఇక్కడకు వచ్చి కన్నీరుమున్నీరు అయ్యాడు. ఎస్ఐ దామోదరనాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని లారీ డ్రైవర్ డోకల సింహాచలంనాయుడుని అదుపులో తీసుకున్నారు. శివశంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ప్రమాదం జరిగిన ప్రదేశానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఎం.కోటపాడు గ్రామం వుందని, ఐదు నిమిషాల్లో ఇంటికి చేరుకుంటారని, ఇంతలోనే సిమెంట్ లారీ రూపంలో వచ్చిన మృత్యువు ఆమెను కబళించిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు బాగుండి వుండే ఈ ప్రమాదం జరిగేది కాదని అభిప్రాయపడ్డారు.

రూ.39 లక్షల ఆస్తి పన్ను వసూలు

గాజువాక, మార్చి 15 : గాజువాక జోనల్ పరిధిలో శుక్రవారం రూ.39 లక్షల ఆస్తిపన్ను వసూలైంది. జోనల్ రెవెన్యూ అధికారులు రామ్‌నారాయణ, శ్రీకాంత్, ఇన్‌స్పెక్టర్లు సుభన్, మోహన్, శివ, తదితరులు ఐలా, ఇతర సంస్థలు, ఇళ్ల నుంచి వసూలు చేసిన చెక్కులను జోనల్ కమిషనర్ సన్యాసినాయుడుకు అందజేశారు. ఈనెలాఖరు వరకు ఆస్తి పన్నుపై వడ్డీ మాఫీ ఉంటుందని జడ్సీ తెలిపారు.

18న త్రిశక్తి ఆలయం ప్రారంభోత్సవం

కూర్మన్నపాలెం, మార్చి 15 : జీవీఎంసీ 87 వార్డు లక్ష్మీపురంలో సుమారు కోటి యాభై లక్షలతో నిర్మించిన త్రిశక్తి ఆలయాన్ని ఈనెల18న ప్రారంభించనున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు అవిరెడ్డి సూర్యనారాయణ తెలిపారు. అదే రోజు విగ్రహ ప్రతిష్ఠ కూడా జరుగుతుందన్నారు. శుక్రవారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. 18 నుంచి 20 వరకూ జరిగే ఉత్సవాల్లో భాగంగా 108 కలశాలతో శోభాయాత్ర, చండీహోమం, సారె ఊరేగింపు, అన్నసమారాధన ఉంటుందన్నారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.విలేకరులతో మాట్లాడిన వారిలో కుచ్చర్లపాటి రామరాజు, సిరసపల్లి బాబూరావు, అప్పికొండ పెంటారావు, బెల్లంకొండ అప్పలరాజు, సన్యాసిరాజు, రాజు, సింహాద్రి, రాజారావు ఉన్నారు.

ఫ్రీ లెఫ్ట్ రోడ్డులో గుంతలు పూడ్చివేత

అగనంపూడి, మార్చి 15 : జాతీయ రహదారి లంకెలపాలెం కూడలి ఫ్రీలెఫ్ట్ రోడ్డు మరమ్మతుకు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ చొరవ తీసుకున్నారు. ఇటీవల ఫార్మా పరిశ్రమలు సీఎస్ఆర్ నిధులతో ఫ్రీలెఫ్ట్ రోడ్డు నిర్మించారు. నిర్మాణంలో నాణ్యత లోపించడంతో నెల రోజులకే పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ చొరవ తీసుకొని జీవీఎంసీ జేసీబీ సాయంతో రోడ్డుపై అస్తవ్యస్తంగా ఉన్న తారు, కంకర కుప్పలను అక్కడి నుంచి తొలగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యర్ర కోటేశ్వరరావు, దాసరి రామారావు, సీహెచ్ రామారావు, గోరుపూటి దేముడు, రౌతు రామచంద్రరరావు, మడక రమేశ్‌నాయుడు, సత్యనారాయణ పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడికి పరామర్శ

అగనంపూడి, మార్చి 15 : బైక్‌పై వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 85వ వార్డు టీడీపీ నాయకుడు ముచ్చు రాజును స్థానిక నేతలు శుక్రవారం పర్మామర్శించారు. రాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లి శ్రీనివాసరావు, బలిరెడ్డి సత్యనారాయణ, కసిపల్లి శ్రీనివాసరావు, కొర్రాయి జగదీశ్ ఉన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ

పెదగంట్యాడ, మార్చి 15 : గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ఈ ర్యాలీ జరిపారు. గంగవరం, పల్లిపాలెం, జాలరిపల్లిపాలెం కాలనీల మీదుగా ర్యాలీ సాగింది. ఈ సదర్భంగా వైద్యులు మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం, ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు.వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు.అగనంపూడి టీడీ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సూపర్ వైజర్ అనిల్‌కుమార్, సిబ్బంది రమణ, చిట్టిబాబు పాల్గొన్నారు.

యారాడ కొండపై పోలీసు ఔట్ పోస్టు ప్రారంభం

మల్కాపురం, మార్చి 15 : మల్కాపురం పోలీసు స్టేషన్ పరిధిలోని డాల్ఫిన్ నోస్ హిల్స్ వైజంక్షన్ వద్ద పోలీసు ఔట్ పోస్టును నేవీ అధికారులతో కలిసి నగర పోలీసు కమిషనర్ రవిశంకర్ శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ, పర్యాటక ప్రాంతమైన యారాడ లైట్ హౌస్ చేరువలో ఔట్ పోస్టు ఏర్పాటు చేయటంతో ఎటువంటి అకతాయిలకు అడ్డుకట్టపడుతుందన్నారు. అత్యవసర సమయంలో సేవలకు వీలుగా బైక్ అందుబాటులో ఉంచుతున్నట్టు చెప్పారు. ఎటువంటి ఆ సాంఘిక కార్యకలపాలకు తావులేకుండా ఆయా ప్రాంతాలలో నిరంతరం గస్తీ నిర్వహించేలా చూడాలని సిబ్బందికి సూచించారు.

సినిమా గైడ్

- **భీమా :** మెలోడి, సంగం, శ్రీరామ, శారద, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శ్రీకన్య-2 (గాజువాక), నరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్-2 (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గామి :** జగదాంబ, శరత్, కామేశ్వరి, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక), గణేష్ (తగరపువలస), నటరాజ్ (పెందుర్తి), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం),
- **ప్రేమలు :** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మి (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **ఇంటి నెం.13 :** రమాదేవి, మోహిని (గాజువాక)
- **ఆపరేషన్ వాలెంటైన్ :** రమాదేవి, మౌర్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక)
- **ఊరు పేరు భైరవకోన :** వెంకటేశ్వర, కామేశ్వరి, కన్య-2 (గాజువాక)
- **హనుమాన్ :** లీలామహల్, నరసింహ (గోపాలపట్నం), మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 24, టమాటా 14, వంకాయలు (తెలుపు) 28, వంకాయలు (నలుపు) 30, బెండకాయలు 20, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 38, బీరకాయలు 36, ఆనపకాయలు 16, కాలీఫ్లవర్ 20, క్యాబేజ్ 22, క్యారెట్ 24, దొండకాయలు 20, బంగాళదుంపలు 21, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 40, అల్లం (పాతది) 130, బరబాటి 16, ముల్లంగి 20, నిమ్మకాయలు (కిలో) 110, గోరుచిక్కుడు32, దోసకాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 150, కొబ్బరికాయ (పెద్దది) 22, బీన్స్ (పెన్సిల్) 52, ఆగాకర 52, పొటల్స్ 90, కీరదోస 26, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 50, చిలగడదుంపలు 26 , కంద 60, దేముడు చిక్కుడు 56, కొండఉసిరి 65, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 55, బూడిద గుమ్మడికాయ 26, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 55.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	425
విజయనగరం	429
శ్రీకాకుళం	429

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	92
ఫారం ధర	--	112
విత్ స్కిన్	--	296
స్కిన్‌లెస్	--	206

మరికొన్ని సిటీ వార్తలు పేజీ 12లో..

జనసేన నేతలతో పల్లా ఆత్మీయ సమావేశం

▸▸ గెలుపునకు సహకరించాలని విజ్ఞప్తి

కూర్మన్నపాలెం, మార్చి 15 : గాజువాక టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పీఏసీ సభ్యుడు కోన తాతారావును కలిసారు. అనంతరం వివిధ వార్డుల జనసేన నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి, అందరి సహకారాన్ని కోరారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ అందరి సహకారం, కృషితోనే తనకు విజయావకాశాలు లభిస్తాయన్నారు. తనకు టికెట్ కేటాయించిన టీడీపీ అధినేత చంద్రబాబుతో పాటు మిత్ర పక్ష నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కోన తాతారావు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆదేశాలు మేరకు ఉమ్మడి అభ్యర్థుల విజయానికి జనసేన తరపున విశేష కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ప్రసాదుల శ్రీనివాసరావు, పులివెంకట రమణారెడ్డి,గోమాడ వాసు, బలగం బాలునాయుడు, దాసరి త్రినాథ్, మొల్లి పెంటిరాజు, సిరసపల్లి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



జనసేన పార్టీ కార్యాలయంలో కోన తాతారావు, తదితరులతో పల్లా

కార్పొరేటర్‌ను కలిసి మద్దతు కోరిన పల్లా

అగనంపూడి : గాజువాక నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పల్లా శ్రీనివాసరావు శుక్రవారం మాజీ కార్పొరేటర్, జనసేన నేత దుల్ల లక్ష్మీ రామునాయుడును ఇ- మర్రిపాలెంలోని తన స్వగ్రామంలో కలిసి మద్దతు కోరారు. ఎన్నికల్లో తమ విజయానికి కృషి చేయాలన్నారు.

పల్లాకు టికెట్‌తో సంబరాలు

పెదగంట్యాడ : పల్లా శ్రీనివాసరావుకు గాజువాక టికెట్టు ప్రకటించడంతో పెదగంట్యాడలో పార్టీ కార్యాలయం ఎదుట టీడీపీ శ్రేణులు శుక్రవారం సంబరాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పార్టీ విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పులి వెంకటరమణారెడ్డి, కార్యాలయ కార్యదర్శి ములకలపల్లి పెంటయ్య మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో 75వ వార్డు అధ్యక్ష, కార్యదర్శులు నమ్మి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్లు, స్టీల్‌ప్లాంట్ ఓబీసీ అసోసియేషన్ కార్యదర్శి శ్రీమునిసిరి శ్రీనివాసరావు, నాయకులు బొంగు రాజు, అండిబోయిన రామునాయుడు, ఎంఎస్ రాజు, మొల్లి రమణ, పులి శ్రీరామరెడ్డి, పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్ పథకాలతో వైసీపీలో గుబులు'

ఆటోనగర్, మార్చి 15 : సూపర్ సిక్స్ పథకాలతో వైసీపీలో గుబులు మొదలైందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్, 70 వార్డు అధ్యక్షుడు శంకరరావు అన్నారు. శుక్రవారం వారు 87 వార్డు కణితిలో, 70 వార్డు డ్రైవర్సు కాలనీ, టీపీఎన్ కాలనీలో సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జి చట్టి గోపి, రోమాల శ్రీనివాసరావు, నాయుడు, రాజా, టీవీ కృష్ణ, ఎస్ఎస్ విజయరామరాజు, రాజన్‌రాజు, సూరిశెట్టి పెంటారావు, సత్తిబాబు, శ్రీనివాస వర్మ పాల్గొన్నారు.

65వ వార్డులో..

పెదగంట్యాడ, మార్చి 15 : జీవీఎంసీ 65వ వార్డులో టీడీపీ నాయకులు శుక్రవారం సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బీజేపీ, జనసేన బలపరిచిన అభ్యర్థి పల్లా శ్రీనివాసరావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రట్టి వాసు, క్లస్టర్ ఇన్‌చార్జి అంగ కృష్ణ, వార్డు తెలుగు యువత అధ్యక్షుడు కె. అప్పలరాజు, కార్యదర్శి ఎస్. కామేశ్వరరావు, మహిళా నాయకులు సమ్మిడి ఉమ, యూనిట్ ఇన్‌చార్జి శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



కరపత్రాలతో పార్టీ నాయకులు

ఆటోనగర్‌లో స్వచ్ఛభారత్



ప్రతిజ్ఞ చేస్తున్న ఎంఎస్ఎంఈ, ఐలా, వాసీవా సిబ్బంది

ఆటోనగర్,మార్చి 15 : మహాత్మాగాంధీ కలలు కన్న పరిశుభ్రమైన, సుందరమైన భారతదేశం కోసం అందరూ కృషి చేయాలని వాసీవా అధ్యక్షుడు సజ్జా పాండురంగ ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆటోనగర్‌లో స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఎంఎస్ఎంఈ కోఆర్డినేటర్ ప్రభాకర్ కుమార్ ఆధ్వర్యంలో ఐలా, వాసీవా సంయుక్తంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐలా మాజీ చైర్మన్ ఎన్. శేషగిరిరావు, యార్లగడ్డ సాంబశివరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి కాలుష్య నివారణకు సహకరించాలన్నారు. అనంతరం మాస్కులు, సబ్బులు, టోపీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ ప్రతినిధులు వీరయ్య, వినోద్, వాసీవా కార్యదర్శి రామప్రసాద్, పరుచూరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ సభను విజయవంతం చేయండి'

కూర్మన్నపాలెం, మార్చి 15 : ఉక్కు నగరంలో శనివారం కాంగ్రెస్ నేతృత్వంలో బహిరంగ సభను కార్మికులు, నిర్వాసితులు విజయవంతం చేయాలని విశాఖ ఉక్కు పోరాట కమిటీ నాయకులు డి. ఆదినారాయణ, వరసాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కూర్మన్నపాలెం కూడలిలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం (1128వ రోజు) జరిగిన రిలేనిరాహార దీక్షలో వారు మాట్లాడారు. ఉక్కు నగరంలో నిర్వహించే సభకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారన్నారు. త్యాగాలతో సాధించుకున్న ఉక్కు కర్మాగారం పరిరక్షణకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయన్నారు.మూడేళ్లుగా రిలే దీక్షలు చేస్తున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు పోరాట కమిటీ నాయకుడు అయోధ్యరామ్ మాట్లాడుతూ ఉక్కు కర్మాగారానికి కేంద్రం రూ. 5 వేలు కోట్లు పెట్టుబడి పెడితే కార్మిక వర్గం శ్రమించి రూ. 5 లక్షల కోట్లకు ఉక్కు ఆస్తు లను పెంచిందన్నారు. పన్నుల రూపేనా కేంద్రానికి లక్ష కోట్లు చెల్లించిన ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ ఉక్కు కర్మాగారమన్నారు.

బాక్సింగ్ పోటీల్లో ఉక్కు క్రీడాకారులకు పతకాలు



క్రీడాకారులను అభినందిస్తున్న ప్లాంట్ సీజీఎం (మెడికల్) ప్రకాష్

ఉక్కుటౌన్‌షిప్, మార్చి 15 : టాటానగర్‌లో ఈనెల 11 నుంచి 13 వరకు జరిగిన ఆలిండియా ఇంటర్ స్టీల్‌ప్లాంట్ల బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో విశాఖ స్టీల్‌ప్లాంట్ క్రీడాకారులు ప్రతిభ చూపి ఛాంపియన్ షిప్ సాధించారు. సబ్ జూనియర్, జూనియర్ విభాగాల్లో క్రీడాకారులు ఈ విజయం సాధించారు.క్రీడాకారులు ఎన్. నరేంద్రకుమార్, ఎం. దిలేష్, కె. సాయి లోహిత్, ఎం. లికిత్‌కుమార్, ఎన్. రామ్‌చరణ్ కుమార్ బంగారు పతకాలు సాధించారు. ఈమేరకు కోచ్ కె. శ్రీనివాసరావు, క్రీడాకారులను స్టీల్‌ప్లాంట్‌లో సీజీఎం (హెచ్‌ఆర్) ప్రకాష్ శుక్రవారం అభినందించారు. వారు ఈనెల 18 నుంచి ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్టు ఆయన చెప్పారు.

మలేరియా, డెంగ్యూ నియంత్రణపై అవగాహన

అక్కిరెడ్డిపాలెం, మార్చి 15 : మలేరియా, డెంగ్యూ వ్యాధులపై ప్రజలకు అవగాహన అవసరమని జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు అన్నారు. శుక్రవారం ఆయన 69 వార్డు చుక్కవానిపాలెంలో నిర్వహించిన డ్రై డే ఫ్రై డే కార్యక్రమంలో మాట్లాడారు. మలేరియా, డెంగ్యూ నిర్మూలన గురించి వివరించారు.

కొత్తపాలెం అండర్‌పాత్‌వే శ్లాబ్ శిథిలం

▸▸ పెచ్చులూడి పడి వాహన చోదకులు గాయాలపాలు

గోపాలపట్నం, మార్చి 15 : స్థానిక కొత్తపాలెం అండర్‌పాత్‌వేలోని ఓ మాదాల మార్గం శ్లాబ్ శిథిలావస్థకు చేరి పెచ్చులు కింద పడుతుండటంతో వాహన చోదకులు తరచూ గాయాలపాలవుతున్నారు. కొత్తపాలెం నుంచి గోపాలపట్నం వెళ్లే మార్గంలో ర్యాంప్ స్లాబ్ కొంత భాగం దెబ్బతింది. దీంతో ఈమార్గం నుంచి రైళ్లు వచ్చిపోయే సమయంలో అప్పుడప్పుడు పెచ్చులూడి కిందపడుతున్నాయి. ఇదే సమయంలో వెళ్లున్న వారిపై పడి గాయాలపాలవుతున్నారు. ఈ పాత్‌వేలో కొన్ని మదుములను బ్రిటిష్ కాలంలో నిర్మించినవి కావడంతో శిథిలావస్థకు చేరాయి. ఆరేళ్ల క్రితం వీటికి కెమికల్ గ్రౌటింగ్ చేశారు. కాగా రైలు మార్గాలు విస్తరణ, అదనపు రైలు మార్గాల నిర్మాణంతోఅండర్‌పాత్‌వేల సంఖ్య కూడా పెరిగింది. ఈ క్రమంలో బ్రిటిష్ కాలంలో నిర్మించిన మదుం మార్గాలు నేటికీ శిథిలం కాకపోయిన సుమారు25 ఏళ్ల క్రితం నిర్మించిన మాదాల మార్గం స్లాబ్‌లు శిథిలావస్థకు చేరడం స్థానికులకు ఇబ్బందిగా మారింది. దీంతో పాటు గోపాలపట్నం నుంచి కొత్తపాలెం వచ్చే సమయంలో అండర్‌పాత్‌వేలోనికి ప్రవేశించే చోట కూడా ట్రాక్‌పై నుంచి కంకర రాళ్లు క్రింద పడకుండా నిర్మించిన చిన్న పాటి ప్రహరీ శిథిలావస్థకు చేరింది. దీనికి కూడా త్వరితగతిన మరమ్మతులు చేపట్టకపోతే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముండడంతో వాహనదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.



పెచ్చులూడిన అండర్‌పాత్‌వే పైభాగం

వైభవంగా కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు

వేపగుంట, మార్చి 15: నాయుడుతోట రవినగర్ శేషాద్రి కొండపై కొలవైన శ్రీ కల్యాణ వెంకటేశ్వరాలయంలో 24వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ, బాలబోగ సమర్పణం, పూర్వశాంతి పఠనం, మంగళశాసనాలు విశేష పూజలు చేశారు. ఐశ్వర్య ప్రాప్తి, సౌభాగ్య వృద్ధి కొరకు శ్రీయాగం, మహాలక్ష్మీ హోమం నిర్వహించారు. సాయంత్రం గోదాదేవికి సామూహిక కుంకుమ పూజలు చేశారు. అనంతరం సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస స్వామి, వర్మ, కృష్ణమూర్తి, ఆదినారాయణరావు, శ్రీహరి, భాను, దేముడు తదితరులు పాల్గొన్నారు.




అలంకరణలో గోదాదేవి

ట్రాఫిక్ ప్రక్షాళనకు చర్యలు: సీఐ

పెందుర్తి, మార్చి 15: ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డుప్రమాదాల కట్టడికి నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్టు ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు అన్నారు. పెందుర్తి పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవీఎంసీ, రహదారులు సంస్థ, విద్యుత్ ముఖ్య విభాగాల సిబ్బందితో సమీక్షించి ట్రాఫిక్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే రహదార్ల రెడ్‌జోన్‌గా గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. డ్రంకెన్‌డ్రైవ్, వాహనాల తనిఖీలు నిరంతరాయంగా కొనసాగిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాలు కట్టడికి ప్రజలు సహకరించాలన్నారు. ట్రాఫిక్ ఎస్ఐ జి. రమేశ్‌నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు

సింహాచలనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మృతి

వేపగుంట మార్చి 15: జీవీఎమ్‌సీ 98వ వార్డు షిప్‌యార్డ్ కాలనీ దరి సింహాచలనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. ఈశ్వరరావు (74) శుక్రవారం ఆకస్మికం గా మృతి చెందారు. ఈశ్వరరావు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గత పదేళ్లుగా కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. శుక్రవారం ఉదయం ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఆయనను ఆసుపత్రికి కుటుంబసభ్యులు తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆయన మృతికి షిప్‌యార్డ్ కాలనీ, సింహపురి కాలనీ అసోసియేషన్ సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.



ఈశ్వరరావు(ఫైల్‌ఫొటో)

జోన్-8 ఈఈగా రత్నాకర్ రెడ్డి

వేపగుంట మార్చి 15: వేపగుంట జోన్-8 కార్యాలయంలో ఈఈగా ఎ.రత్నాకర్‌రెడ్డి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన జోన్-3 నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ సెక్షన్‌లో ఉద్యోగులు అంతా ఆయనకు పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్.వి.రమణ జోన్-3 ఈఈ బదిలీపై వెళ్లారు. ఆయనకు ఉద్యోగులు వీడ్కోలు పలికారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడికి గాయాలు

మల్కాపురం, మార్చి 15 : జింక్ గేటు సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బాలుడు గాయపడ్డాడు. జింక్ గేటునుంచి శ్రీహరిపురం వైపు వెళ్తున్న బైక్‌ను ఆర్టీసీ బస్సు వారిని ఢీకొంది. బైక్‌నున్న బాలుడు గాయపడ్డారు. దీంతో ట్రాఫిక్ తీవ్రంగా జామ్ అయింది. కొంతమంది యువకులు అక్కడికి చేరుకొని ఆ బాలుడిని ఆస్పత్రికి తరలించి ట్రాఫిక్‌ను క్లీయర్ చేయించారు.

టిడ్కో ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీలో తోపులాట

▸▸ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో హడావుడి ఏర్పాట్లు ▸▸ శ్రీహరిపురంలో లబ్ధిదారులకు పాట్లు

మల్కాపురం, మార్చి 15: మరో రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో హడావుడిగా నిర్వహించిన అచ్చినాయుడు టిడ్కో ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీలో తోపులాట చోటుచేసుకుని గందరగోళం నెలకొంది. లబ్ధిదారులు ఎవరికి వారు తాము ముందువచ్చామంటూ ఒకరిపై ఒకరు తోసుకున్నారు. శుక్రవారం శ్రీహరిపురంలో ఈ పరిస్థితి నెలకొంది. ఏడు వార్డులకు సంబంధించి ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీని శుక్రవార శ్రీహరిపురంలో ఉన్న వార్డు కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సమాచారం ఆలస్యంగా తెలియజేయడంతో లబ్ధిదారులు ఇబ్బంది ఎదుర్కొన్నారు. ఎన్నికల కోడ్ వస్తే తమ పట్టాలు ఎక్కడ పంపిణీ కాదోనని భయంతో లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి చేరుకున్నారు. తోపులాట జరిగింది. కనీస ఏర్పాట్లు కూడా లేకుండా ఈ పంపిణీ చేపట్టడడంపై పలువురు ఆగ్రహం వ్యక్తంచేశారు. జనాలను చూసి కొంతమంది మధ్యలోనే వెనుదిరిగారు. వార్డుల వారీగా ఆయా సచివాలయం పరిధిలో ఈ పత్రాలు అందజేస్తే ఈసమస్య నెలకొనేది కాదని పలువురు అభిప్రాయపడ్డారు.



శ్రీహరిపురం వార్డు కార్యాలయం వద్దకు తరలివచ్చిన జనాలు



విగ్రహాల ఊరేగింపులో పాల్గొన్న బొండా జగన్, తదితరులు

వడ్లపూడిలో పలు విగ్రహాల ఊరేగింపు

కూర్మన్నపాలెం, మార్చి 15 : వడ్లపూడిలో నిర్మిస్తున్న పలు నూతన ఆలయాల విగ్రహాలను వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య శుక్రవారం ఊరేగించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ మాట్లాడుతూ ప్రధాన అర్చకుడు అంపోలు కేశవ శర్మ పర్యవేక్షణలో, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 16న శాంతి హో మం, 17న విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ, భారీ అన్నసమారాధన నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాటూరి రాము, కర్రి కృష్ణ, మింది గోవింద్, బొండా ఎల్లాజీరావు, బొండా గోవింద రాజులు, లక్ష్మి, శ్రీదేవి , తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం పనులకు శంకుస్థాపన

పెదగంట్యాడ, మార్చి 15 : వికాస్‌నగర్‌లోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో రూ. 5.38 కోట్లతో చేపట్ట నున్న ఆధునికీకరణ పనులకు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు.అలాగే కేఎల్ రావు నగర్‌లో రూ. 48 లక్షలతోనూ, సూర్యచంద్ర ఎన్‌క్లేవ్‌లో రూ. 13 లక్షలతో చేపట్టనున్న పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు, జోనల్ ఈఈ అప్పారావు పాల్గొన్నారు.

రామ్‌నగర్‌లో రోడ్డు పనులకు ...

అక్కిరెడ్డిపాలెం, మార్చి 15 : జీవీఎంసీ 68వ వార్డు రామ్‌నగర్‌లో నిర్మించనున్న రోడ్డు పనులకు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుడివాడ అనూష, వైసీపీ నాయకులు గుడివాడ సతీష్, నూకరాజు, వరదాడ రమణ, సయ్యద్ హుస్సేన్, సత్యవతి పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో విద్యా వ్యవస్థే కీలకం

పెదగంట్యాడ, మార్చి 15 : సమాజాభివృద్ధిలో విద్యా వ్యవస్థే అత్యంత కీలకమైనదని ఎల్ అండ్ టి సంస్థ జనరల్ మేనేజర్ అతుల్‌కుమార్ శ్రీవాత్సవ అన్నారు. ఎల్ అండ్ టి ఆధ్వర్యంలో నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన భోజనశాల, కంప్యూటర్ ల్యాబ్, 10 కేవీ సోలార్ పవర్ ప్లాంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలను దత్తత తీసుకున్న తరువాత మూడేళ్లుగా అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ అండ్ టి అదనపు జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ఇంజినీర్ ఆర్‌కే రావు, పాఠశాల హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉక్కు ఉద్యోగిపై మరో ఉద్యోగి దాడి

ఉక్కుటౌన్‌షిప్, మార్చి 15 : స్టీల్‌ప్లాంట్ టౌన్ షిప్‌లో ఓ ఉద్యోగిపై మరో ఉద్యోగి దాడి చేసిన సంఘటన గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్టీల్‌ప్లాంట్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. బయోమెట్రిక్ అంశంపై ఉక్కు యువ ఉద్యోగులు ఒకచోట చేసి టౌన్‌షిప్‌లో ఓ నాయకుడి ఇంటికి వెళ్లారు. అక్కడ వాగ్వాదం చోటు చేసుకోవడంతో కోకోవేన్ ఉద్యోగి పల్లా పెంటారావు తనను డ్రైనేజీలోకి తోసేశాడని ఎస్ఎంఎస్ విభాగం ఉద్యోగి డి. రాంబాబు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాళ్లకు గాయం కావడంతో రాంబాబు ఉక్కు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ఎన్ఐపీఎం వ్యవస్థాపక దినోత్సవం

ఉక్కుటౌన్‌షిప్, మార్చి 15 : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐపీఎం) 44వ వ్యవస్థాపక దినోత్సవం శుక్రవారం స్టీల్‌ప్లాంట్ ఎల్ అండ్ డీసీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (పర్సనల్) ఎస్‌సీ పాండే మాట్లాడుతూ జ్ఞానం, నైపుణ్యాలను నిరంతరంగా అప్‌గ్రేడ్ చేసుకోవాలన్నారు. కోర్ హ్యూమన్ రిసోర్స్ రంగం, ఇతర రంగాలపై జ్ఞానాన్ని పెంపొందించే దిశగా ఎన్ఐపీఎం వివిధ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం ఏప్రిల్ 26న స్టీల్‌ప్లాంట్‌లో జరగనున్న సెంట్రల్ రీజియన్ కాన్ఫరెన్స్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీఎం (ప్రాజెక్టు) కేవీ రావు, హెచ్‌ఆర్ జీఎం జి. గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయంతోనే అభివృద్ధి

▸▸ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు



చంద్రనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న గణబాబు

గోపాలపట్నం, మార్చి 15: తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాభివృద్ధికి దోహపడాని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పిలుపునిచ్చారు. నగర పరిధి 89వ వార్డు చంద్రనగర్ పరిసర ప్రాంతాల్లో ఆమర గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. రానున్న ఎన్నికల్లో అవినీతిలో కూరుకుపోయిన వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారు. మళ్లీ జగన్ ప్రభుత్వం వస్తే ఇబ్బందులు తప్పవని అన్నారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పది పరీక్షలకు పక్కా ఏర్పాట్లు

▸▸ విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు విజయభాస్కర్

పెందుర్తి, మార్చి 15: విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు విజయభాస్కర్ శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. 18వ తేదీనుంచి పదోతరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఈ కేంద్రంలో సౌకర్యాల కల్పనపై ఆరా తీశారు. తాగునీరు, విద్యుత్, ఫర్నీచర్ తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనంతర పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. పదో తరగతి పరీక్షలో శతశాతం ఫలితాలు సాధించా లన్నారు. ప్రధానోపాధ్యాయుడు చిన్నయ్ పాల్గొన్నారు.



పెందుర్తి పాఠశాలలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న విజయభాస్కర్

చిన్నారికి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ అభినందన

పెందుర్తి, మార్చి 15: ఆన్‌లైన్ రికార్డు ద్వారా నిర్వహించిన పోటీలో పాల్గొని నోబుల్ రికార్డు సాధించిన 18 నెలల చిన్నారి జిష్ణన్ ఆరోన్ రెడ్డిని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అభినందించారు, రాంపురానికి చెందిన రెడ్డి ఎర్నాయుడు, లీలావతిల కుమా రుడు జిష్ణన్ ఆరోన్‌రెడ్డి పక్షి, ఇతర జంతువుల ధ్వని అనుకరణ, పండ్లు, కూరగాయలు, పూలు, శరీర అవయవాలు, గణిత నమూనాలు గుర్తించటంతో ఆ చిన్నారి నోబుల్ గోల్డ్ మెడల్ సాధించాడు. ఈమేరకు శుక్రవారం రాంపురంలో ఆయన స్వగృహంలో చిన్నారి ఆరోన్‌ని ఎమ్మెల్యే అభినందించి ఆశీస్సులను అందజేశారు.



చిన్నారి జిష్ణన్ ఆరోన్‌కు అభినందిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

రూ.90 లక్షలతో శ్మశాన వాటికల అభివృద్ధి

పెందుర్తి, మార్చి 15: 96వ వార్డులో జీవీఎంసీ నిధులు రూ. 90లక్షలు వ్యయంతో శ్మశానాలు అభివృద్ధి చేస్తున్నట్టు కార్పొరేటర్ సేనాపతి వసంతశంకరరావు తెలిపారు. చినముషిడివాడలో శుక్రవారం రూ. 70 లక్షల వ్యయంతో చేపట్టనున్న గల శ్మశాన వాటిక ఆధునికీకరణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగామాట్లాడుతూ పులగాలిపాలెంలో రూ. 20 లక్షలతో శ్మశానం అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ముక్క రాము,దారపు వెంకటరమణ,సంతోష్,కేశవ,ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు, కాలనీ పెద్దలు ప్రకాశ్,హనుమంత రావు ముక్క చిన్నారావు పాల్గొన్నారు.

మహిళల వెయిట్ లిఫ్టింగ్‌లో ఏయూకు పతకాలు

విశాఖపట్నం (స్పోర్ట్స్), మార్చి 15: జాతీయ మహిళల వెయిట్ లిఫ్టింగ్ టోర్నీలో ఏయూకు ప్రాతినిధ్యం వహించిన పల్లవి, శ్రీలక్ష్మి పతకాలు సాధించారు. ధర్మశాలలో జరిగిన అంతర్ వర్సిటీ ఈ టోర్నీలో పల్లవి స్వర్ణ పతకం, శ్రీలక్ష్మి రజతం సాధించారు. అలాగే, అరుణాచల్‌ప్రదేశ్‌లో జరిగిన ఖేలో ఇండియా యూనివర్సిటీల టోర్నీలోనూ పల్లవి, శ్రీలక్ష్మిలు చెరో రజత పతకం సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏయూ వైస్ చాన్సలర్ ఆచార్య పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి తన చాంబర్‌లో వీరిద్దరినీ సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, వ్యాయామ విద్య క్రీడాశాస్త్రం సంచాలకులు ఆచార్య ఎస్.విజయ్‌మోహన్, విభాగాధిపతి డాక్టర్ పల్లవి, పతకాల విజేతలకు కోచ్‌గా వ్యవహరించిన సీహెచ్.రాము, మేనేజర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్- 1 స్ర్కీనింగ్ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు: జేసీ

మహారాణిపేట, మార్చి 15: జిల్లాలో ఈ నెల 17వ తేదీన జరిగే గ్రూప్- 1 స్ర్కీనింగ్ పరీక్షకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ కె.మయూరి అశోక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 35 పరీక్ష కేంద్రాలలో 19,664 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్టు చెప్పారు. ఈనెల 17న పేపర్ -1 ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, పేపర్- 2 మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు జరుగుతుందన్నారు. పరీక్షకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనపై అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.

మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్‌కు ఘన సత్కారం



సత్కరిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

అక్కయ్యపాలెం, మార్చి 15 : గత నెలలో హైదరాబాద్ బాలయోగి స్టేడియం లో జరిగిన 5వ మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌లో విజేతగా నిలిచిన దొడ్డి దేవుళ్లు (74)ను పోర్టు స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడు తూ దేవుళ్లు 5కే, 10కే, 1500 మీటర్ల పరుగులో ఆలిండియా స్థాయిలో రెండు, స్వర్ణం, ఒక వెండి పతకాలు గెలుపొందారని చెప్పారు. అటువంటి ఆయనను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని కోరారు. సన్మాన గ్రహీత దేవుళ్లు మాట్లాడుతూ తాను 60 ఏళ్లలో ఆరోగ్యం కోసం పోర్టు స్టేడియంలో ప్రారంభించిన పరుగు తన జీవితాన్నే మార్చేసిందన్నారు. ఏ పోటీలో పాల్గొనా పతకాలు సాధిస్తున్నట్లు చెప్పారు.

ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

డాబాగార్డెన్స్, మార్చి 15: ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ జయంతి పురస్కరించుకుని డాబాగార్డెన్స్ శ్రీ కాశ్యప్ విద్యానికేతన్ పాఠశాలలో వినూత్న రీతిలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. దేశభక్తి, ఆరోగ్యం, పర్యావరణం, విశాఖపట్నం రైల్వేస్టేషన్, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, డ్రైనేజీ సిస్టమ్, పాఠశాలలో ఆధునిక బోధన పద్ధతులతో కూడిన ఆకృతాల నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు 250 ప్రాజెక్టులు 400 మంది పిల్లలు కేవలం పది మంది మెంటర్స్ సహాయంతో చేశారన్నారు. ఇలాంటి ప్రదర్శనలతో పిల్లల్లో నైపుణ్యం పెరుగుతుందన్నారు. డాబాగార్డెన్స్, రెడ్డంగార్డెన్స్, అప్పాంగార్డెన్స్ తదితర ప్రాంతాల్లో ప్రజలు ఈ సైన్స్ ఫెయిర్‌ను సందర్శించారని తెలిపారు.

'విష్ణుకుమార్‌రాజు గెలుపునకు కృషి'

అక్కయ్యపాలెం, మార్చి 15 : ఉత్తర నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజును గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాలనాయుడు, 45వ వార్డు టీడీపీ అధ్యక్షుడు భరణికాన రాజు తెలిపారు. ఈ మేరకు నరసింహనగర్‌లోని పార్టీ కార్యాలయంలో శనివారం కార్యకర్తలు, నాయకులతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న విష్ణుకుమార్ రాజును అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతిఒక్కరూ శ్రమించాలని కార్యకర్తలకు సూచించారు.

బీజేపీ వైఫల్యాలపై సదస్సు రేపు

డాబాగార్డెన్స్, మార్చి 15: బీజేపీ వాగ్దానాల వైఫల్యాలు అన్న అంశంపై ఈ నెల 17న అంబేడ్కర్ భవన్‌లో సదస్సు నిర్వహించనున్నట్లు భారత్ బచావో వైస్ చైర్మన్ గూడూరు మహాలక్ష్మి తెలిపారు. శుక్రవారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రామాటాకీస్ వద్దనున్న అంబేద్కర్ భవన్‌లో సాయంత్రం ఐదు గంటలకు సదస్సు ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకరరావు, జాతీయ ఉపాధ్యక్షులు ఎం.ఎఫ్.గోపినాథ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎస్.ఆర్.వేమన, కార్యదర్శి పొన్నాడ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి శరత్, వేణుమాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి ఎందుకు ఓటు వేయాలి?

» తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు అనంతలక్ష్మి

మహారాణిపేట, మార్చి 15: అధికార వైసీపీకి రానున్న ఎన్నికల్లో ఎందుకు ఓటు వే యాలని తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఎస్. అనంత లక్ష్మి ప్రశ్నించారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద 'జగన్‌ను ఎందుకు నమ్మాలి, ఎందుకు ఓటు వేయాలి' అనే పేరుతో మాస్కులు ధరించి వినూత్నంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ కబ్జాలకు పాల్పడ్డారన్నారు. రాష్ట్రానికి రాజధానిలేకుండా చేశారన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయారన్నారు. మద్యపాన నిషేధం అమలు అటకెక్కిందన్నారు. ఇసుక దోపిడీకి పాల్పడారన్నారు. గంజాయితో డ్రగ్స్ నిలయంగా రాష్ట్రాన్ని మార్చారన్నారు. భూమి రేట్లు పెంచి రిజిస్ట్రేషన్ చార్జీలు ఇష్టానుసారం వసూలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని అత్యాచార ఆం ధ్ర ప్రదేశ్‌గా మా ర్చారన్నారు. ఇలా ఇన్ని అరాచాకాలతో ఇబ్బంది పెడుతున్న వైసీపీకి ప్రజలు ఎందుకు ఓటు వేయాలని ఆమె నిలదీశారు. ఈ సమావేశంలో తెలుగుమహిళలు రామలక్ష్మి, కమలమ్మ, గోవిందమ్మ, రాణీ శ్యామల, వెంకట లక్ష్మి, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ వి గ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న తెలుగుమహిళలు

గ్లకోమాపై అవగాహన ర్యాలీ



ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు

సీత వ్మ ధార, మార్చి 15: ప్రపంచ గ్లకోమా అవగాహన వారోత్సవాల్లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎంహెచ్‌వో పి.జగదీశ్వరరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి ఆవరణలో వైద్య విద్యార్థులు కంటి ఆకారంలో ఆకృతిని ప్రదర్శించారు. ఆసుపత్రి నుంచి సత్యం జంక్షన్ మీదుగా తిరిగి రామాటాకీస్ కూడలి, ఆసుపత్రి వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా నేత్ర వైద్యశాల ఇన్‌చార్జి సూపరింటెండెంట్ టి.జ్యోతిర్మయి మాట్లాడుతూ గ్లకోమా వ్యాధిపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యతల వైద్యులపై ఉందన్నారు. వైద్య విద్యార్థులు బ్రోచర్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రమణ, ప్రేమలత, పద్మావతి, వాణిశ్రీ, సౌజన్య, శ్రీలక్ష్మి, పీఎంఓలు ఉమా శ్రీనివాస్, సురేష్, సుబ్బలక్ష్మి, సుజాత, వైద్య విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

భవిష్యత్ నాయకత్వం దృష్టి

మురళీనగర్, మార్చి 24 ; మురళీనగర్ వాకర్స్‌క్లబ్‌కు భవిష్యత్తు నాయకుల అవసరాన్ని గుర్తించి ఆ దిశగా యువతని ప్రోత్సహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు వాకర్ పల్లా.చంద్రమౌళి పేర్కొన్నారు. శుక్రవారం పార్కు సభా ప్రాంగణంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో 15 మందికి కొత్త సభ్యత్వం అందించారు. పార్కులు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాకర్స్‌క్లబ్‌లో రిటైర్డ్ అయిన ఉద్యోగులు, వయసు మళ్లిన వారు మాత్రమే చేయాల్సిన పనిగా యువత భావించకూడదని సూచించారు. సభ్యత్వాల ద్వారా ఆర్థికంగా రూ.75వేల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి పి.చెల్వరాజు, కోశాధికారి కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

'కాపులకు న్యాయం చేయాలి'

సీతంపేట, మార్చి 15: రానున్న ఎన్నికల్లో కాపులకు చాలా అన్యాయం జరుగుతోందని, విశాఖ జిల్లాలో గతంలో రెండు నియోజకవర్గాలకు కాపులకు టికెట్లు ఇస్తే, నేడు ఒక్క సీటు కేటాయించని దుస్థితిని ప్రధాన పార్టీలు తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీలు తీసుకువచ్చాయని కాపుసేన గౌరవ అధ్యక్షుడు బండారు నారాయణ మూర్తి విచారం వ్యక్తంచేశారు. ద్వారకానగర్‌పౌరగ్రంథాలయంలో శు క్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి విశాఖ, అనకాపల్లి జిల్లాలోనూ ప్రధాన పార్టీలు కాపులను విస్మరించాయన్నారు.ఉమ్మడి విశాఖ జిల్లాలో మొత్తం పదిలక్షల మంది కాపులున్నారని, దామాషా ప్రకారం కాపులకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. భీమిలి నియోజకవర్గ సీటుకాపులకు కేటాయించాలన్నారు. సమావేశంలో కాపు నాయకులు ఎన్ఆర్ఐ ఆసుపత్రి సీఈఓ చంద్రమౌళీశ్వరరావు, కాపు జేఏసీ యూత్ అధ్యక్షుడు మద్దింశెట్టి సురేశ్, కాపు సేన నాయకులు దాసరి రాధ కృష్ణ, లంక భాస్కర్‌రావు, కేవీవీ సత్యనారాయణపాల్గొన్నారు.

ఏయూ హాస్టల్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

అక్కయ్యపాలెం, మార్చి 15 : ఆంధ్రాయూనివర్శిటీలోని హాస్టల్‌లో రోజువారీ కూలీలుగా పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంతకుమార్ మంత్రి బొత్స సత్యనారాయణను కోరారు. గత పదేళ్ల నుంచి చాలీ చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి 28 రోజుల పని విధానాన్ని అమలు చేసి, 2018లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అక్కయ్యపాలెం, మార్చి 15: నిర్వహణ పనులు చేపడుతున్నందున శనివారం ఉద యం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నటేకట ఏపీఈపీడీసీఎల్ ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు. ముస్లిం తాటిచెట్లపాలెం, ఏఎస్సార్‌నగర్, వైఎస్సార్ నగర్, చిట్టిబాబు కాలనీ, సంతోషిమాత కాలనీ, అబిద్‌నగర్, ఎన్‌జీఓస్ కాలనీ, టిడ్కో ఇళ్ల పాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదన్నారు.

కూటమి విజయం చారిత్రక అవసరం

» జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్



మాట్లాడుతున్న పీతల మూర్తియాదవ్

సీతంపేట, మార్చి 15: వైసీపీ అరాచక పాలననుంచి విముక్తికి రానున్న ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి విజయం చారిత్రక అవసరమని జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ పేర్కొన్నారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీపాలనలో సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే, ప్రకృతి సంపద, ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్నారన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని ఆవేదన వ్య క్తం చేశారు. ఈ సమయంలో ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసేన, టీడీపీ, బీజేపీలు ఆలోచన సాగించి ఉమ్మడిగా పోటీ చేస్తున్నట్టు చెప్పారు. వైసీపీ పాలన కొనసాగితే, రాష్ట్రం మరింత నాశనం అవుతుందన్నారు. భవిష్యత్ తరాలకు వనరులు దూరమవుతాయన్నారు. అలాగే, టీడీపీ, జనసేన, బీజేపీ సంయుక్తంగా టికెట్ల కేటాయింపులో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ బీసీ వర్గాలు, ఉన్నత విద్యా వంతులకు స్థానం కల్పించినట్టు చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో నాలుగు సీట్లు జనసేనకు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు అరాచక జగన్ పాలనకు జనానికి మధ్య జరుగుతున్న యుద్ధమని ఆయన అభివర్ణించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి వైపు నడుస్తుందన్నారు.

ఘనంగా శ్రీదుర్గాదేవి కలశ తిరువీధి ఉత్సవం



కలశ తిరువీధి ఉత్సవంలో భక్తులు

డాబాగార్డెన్స్, మార్చి 15: జీవీఎంసీ 31వ వార్డు కృష్ణాగార్డెన్స్‌లోని దుర్గాదేవి అమ్మవారి ఆలయ శిఖర ప్రతిష్ఠాపనలో భాగంగా శుక్రవారం సాయంత్రం తిరువీధి ని ఘనంగా నిర్వహించారు. సారిపల్లి మహేశ్ సారథ్యంలోని కృష్ణాగార్డెన్స్ ప్రేమ సమాజం రోడ్డు శారదా స్ట్రీట్ ప్రాంతాల్లోని కలశ తీరువీధి కార్యక్రమాన్ని నిర్వహించారు.మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించారు. ఆలయ శిఖరంను శనివారం ప్రతిష్ఠించనున్నారు.

అల్లిపురం, మార్చి 15: వెంకటేశ్వరమెట్ట వద్దనున్న శ్రీసాయి దుర్గాగణపతి ఆలయంలో దేశ శ్రేయస్సు కోరుతూ శుక్రవారం మహిళలు సామూహికంగా ఆధ్యాత్మిక సేవాసంస్థ స్రవంతి మాతృమండలి నిర్వాహకురాలు ఆర్.వి. సూర్యకుమారి సారథ్యంలో శ్రీ విష్ణు సహస్రనామ, శ్రీలలితా సహస్రనామ స్తోత్రం, గోవింద నామ సంకీర్తన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్ భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆలయ కమిటీ సభ్యులు పద్మ, సుజాత, సీతమ్మ తదితరులు సహాయసహకారాలు అందించారు.

'అడ్డుగోలు ప్రమోషన్లపై చర్యలు తీసుకోవాలి'

జగదాంబ కూడలి, మార్చి 15: జీవీఎంసీ నీటిసరఫరా, యూజీడీ అడ్డగోలు నియామకాలు, ప్రమోషన్లలపై చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు కమిషనర్ సాయికాంత్ వర్మకు వినతి పత్రం అందజేశారు. ఆప్కాస్ ద్వారా ఉద్యోగ నియామకాలు చేపట్టిన నేపథ్యంలో 2013 తర్వాత చనిపోయిన, రిటైర్ అయిన కార్మికుల వివరాలు, బిడ్డలకు ఔట్ సోర్సింగ్, ఉపాధి కల్పనలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలకు కృషి

» కలెక్టర్ మల్లికార్జున, జేసీ అశోక్

మహారాణిపేట, మార్చి 15: ఎన్నికలను పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణలో నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఎ. మల్లికార్జున కోరారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వెబ్ ద్వారా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన రోజునుంచి ఉద్యోగులు అంతా విధులకు సిద్ధంగా ఉండాలన్నారు. షెడ్యూల్‌కు ముందే అవసరమైన పనులు పూర్తి చేయాలన్నారు. ప్రతీ అభ్యర్థి ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, డీఆర్‌వో కె. మోహన్‌కుమార్, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు కమిషనరేట్‌లో సమీక్ష

పోలీసు కమిషనరేట్‌లో పోలీసు కమిషనర్ ఎ. రవి శంకర్ అయ్యనార్ ఆధ్వర్యంలో ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ జాబితా, పోలింగ్ స్టేషన్లలో సీసీటీవీల ఏర్పాటు, ఇతర ముందస్తు చర్యలపై చర్చించారు. ఈసమావేశంలో డీసీపీలు, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలి: జేసీ

జగదాంబ కూడలి: ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి అధికారులంతా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. తూర్పునియోజవర్గ అధికారిక బృందాలతో శుక్రవారం జోన్- 4 కార్యాలయం సమావేశమందిరంలో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లోఅప్రమత్తంగా పనిచేయాలన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్ , వీడియోసర్వెలెన్స్ మోడ్ ఆఫ్ కాండాక్టు బృందాలు పాల్గొన్నాయి.



మాట్లాడుతున్న జేసీ మయూర అశోక్



ఉత్తర నియోజకవర్గ సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అఖిల


ఎన్నికలకు సమాయత్తం

సీతమ్మధార: రానున్న ఎన్నికలు పక్కాగా సమాయత్తమవుతున్నట్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఉత్తర నియోజకవర్గ ఎన్నికల అధికారి డి.అఖిల తెలిపారు. సీతమ్మధారలోని అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో శు క్రవారం ఆమె ఎన్నికలకు సం బంధించి పనుల పర్యవేక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నామినేషన్ ప్రకియ మరో రెండు రోజుల్లో ప్రారంభంకానుందన్నారు. ఎన్నికల క మిషన్ శనివారం మధ్యాహ్నం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు సమాచా రం వచ్చినట్టు చెప్పారు. ఆ వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండెక్ట్ అనేది ప్రారంభమవుతుందన్నారు. కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ఏడు బృందాలు ఏర్పాటు చేసి నిబంధనల అమలు బాధ్యతలు అప్పగిస్తారన్నారు. దీంతో ముగ్గురు ఏఆర్ఓలు, ఎన్నికల సిబ్బందికి సూచనలు చేసి ఎన్నికల ప్రక్రియ సహజవుగా సాగేవిధంగాపనులు చేపడతామన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించినట్టు చెప్పారు. ఉత్తర నియోజకవర్గంలో 272 పోలింగ్ బూతులు ఏర్పాటు చేశామన్నారు. వీటితోపాటు మరో మూడు అత్యవసర పరిస్థితికి వీలుగా పో లింగ్ బూతులను సిద్ధంచేశామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్, విద్యుత్, సీసీ కెమెరాలు, వీలుచైర్లు తదితర ఏర్పాటుచేసేలా చర్యలు చేపడుతునమన్నారు. ఒక పోలింగ్ బూత్‌లో 1500 మంది ఓటర్లు ఓటు వేయవచ్చన్నారు. సమస్యాత్మకమైన పోలింగ్ బూ త్‌లు లేకుండా చర్యలు పోలీసు వ్యవస్థను పటిష్ఠం చేయడం, రౌడీషీటర్లు, మరికొందరిపై బైండోవర్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

భీమిలి నుంచి పోర్టు వరకు మడ అడవుల పెంపకం

» పోర్టు చైర్మన్ డాక్టర్ అంగముత్తు

విశాఖపట్నం, మార్చి 15: భీమిలి నుంచి విశాఖపట్నం పోర్టు ప్రాంతం వరకు మడ అడవులు పెంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు విశాఖపట్నం పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు వెల్లడించారు. బీచ్ కోతను నివారించేందుకు ఇదొక ప్రయత్నమన్నారు. సీ హార్స్ జంక్షన్ నుంచి పోర్టు పరిపాలనా భవనం వరకు సుందరీకరణ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన సీ హార్స్ ప్రతిమలస్థానే కొత్తవి, వాటి చుట్టూ వాటర్ ఫౌంటైన్ ఫౌంటెన్ ఏర్పాటు చేశామన్నారు. గ్రీన్ పోర్టుగా మార్చాలని గత ఏడాది నిర్ణయించామని, దీంతో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని నగర వాసులకు అందించే సంకల్పంతో సుందరీకరణ పనులు చేశామన్నారు. జీవీఎంసీతో పోర్టు అనుసంధానమయ్యే అన్ని ప్రదేశాల్లోను పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసే లా పనులు చేపడుతున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జీవీఎంసీ అదనపు కమిషనర్ కేఎస్ విశ్వనాథన్, పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దుబే, విభాగాధిపతులు పాల్గొన్నారు.



సుందరీకరణ పనులను ప్రారంభించిన పోర్టు చైర్మన్

సంత్రాగచ్చి, మహబూబ్‌నగర్ మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, మార్చి 15: విశాఖ మీదుగా సంత్రాగచ్చి, మహబూబ్‌నగర్ మధ్య ప్రత్యేక రైళ్లను ప్రవేశపెడుతున్నట్టు సీనియర్ డీసీఎం ఏ కే.త్రిపాఠి తెలిపారు. 08845 నంబరు గల రైలు ఈనెల 18, 25వ తేదీల్లో మధ్యాహ్నం 12.50 గంటలకు సంత్రాగచ్చిలో బయలుదేరి మర్నాడు తెల్లవారుజాము 1.40 గంటలకు విశాఖ, సాయంత్రం 6.00 గంటలకు మహబూబ్‌నగర్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08846 నంబరు గల రైలు ఈనెల 19, 26వ తేదీల్లో రాత్రి 8.20 గంటలకు మహబూబ్‌నగర్‌లో బయలుదేరి మర్నాడు ఉదయం 11.00 గంటలకు విశాఖ, అర్ధరాత్రి 12.15 గంటలకు సంత్రాగచ్చి చేరుతుంది. ఈ సర్వీసులకు రెండు సెకెండ్ ఏసీ, ఎనిమిది థర్డ్ ఏసీ ఎకానమీ, నాలుగు స్లీపర్, నాలుగు జనరల్ సెకెండ్ క్లాసు, ఒక సెకెండ్ క్లాసు కమ్ లగేజి కమ్ దివ్యాంగుల కోచ్‌లు అందుబాటులో ఉంటాయి.

చిలకలూరి పేట సభ విజయవంతం చేయాలి

» టీడీపీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్



మాట్లాడుతున్న శ్రీభరత్

మహారాణిపేట, మార్చి 15: చిలకలూరిపేట బొప్పుడి వద్ద ఈ నెల 17తేదీన టీ డీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఎం. శ్రీభరత్ కోరారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాణ్ ఈ సభకు హాజరుకానున్నరన్నారు. ప్రతీ ఒక్కరు ఈసభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాను దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్తగా విధులు నిర్వర్తిస్తున్నట్లు చెప్పారు. దక్షిణ నియోజకవర్గ కార్యకర్తలకు అండగా ఉంటానని, ఎవరికి ఎలాంటి సమస్యవచ్చినా తనను సంప్రదించాలనికోరారు. సమావేశంలో జనసేన నా యకుడు వంశీకృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వంశీకృష్ణకు పూర్తి మద్దతు

మహారాణిపేట: దక్షిణ నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్‌కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్టు శ్రీభరత్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొత్తులో భాగంగా టీడీపీ సౌత్ ఇన్‌చార్జిగా ఉన్న గండిబాబ్జీకి టికెట్టు రాకపోవటంతో ఆయన తీవ్ర నిరాశ చెందారన్నారు. ఆయన సౌత్ ఇన్‌చార్జిగా కొనసాగేలా తనతో మాట్లాడుతున్నట్టు చెప్పారు. రానున్న ఎన్నికల్లో వంశీ కృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ శనివారంనుంచి ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. కూటమి అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలువనున్నట్టు ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసమావేశంలో పలవురు నాయకులు కార్యకర్తలున్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో మహిళలకు భరోసా

మద్రిపాలెం: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో మహిళలకు అన్ని విధాలుగా భరోసా కల్పిస్తాయని ఆ పార్టీ విశాఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి పొలమరశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం 53వ వార్డు పరిధి మద్రిపాలెం జాకీర్‌హుస్సేన్‌నగర్‌లో బాబు ష్యూరిటీ -భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరప త్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక వృద్ధికి, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమ్మర్ ఆఫర్

ద్వారకాబస్‌స్టేషన్, మార్చి 15: ప్రజా రవాణా శాఖ (పీటీడీ) దూరప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులకు సమ్మర్ ఆఫర్‌ను ప్రకటించింది. ఒకేసారి రానుపోను టికెట్లు బుక్ చేసుకుంటే మొత్తం చార్జీలో పది శాతం రాయితీ ఇవ్వనున్నట్టు ప్రకటించింది. ఈ ఆఫర్ శనివారం నుంచి అమల్లోకి వస్తుందని అధికారులు ప్రకటించారు. దూరప్రాంతాలైన హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, చెన్నై, బెంగళూరు, భీమవరం, కడప, ఖమ్మం వెళ్లే ఏసీ, నాన్ ఏసీ సర్వీసులకు ఆఫర్ వర్తిస్తుందన్నారు. గరుడ, గరుడ ప్లస్, అమరావతి, నైట్‌రైడర్, సూపర్‌లగ్జరీ, సూపర్ డీలక్స్, అల్ట్రా డీలక్స్ వంటి సర్వీసులకు టికెట్ రిజర్వ్ చేసుకుని రాయితీ పొందవచ్చునన్నారు. ఆన్‌లైన్, ఆథరైజ్డ్ ఏజెన్సీలు, పీటీడీ రిజర్వేషన్ కౌంటర్లలో టికెట్‌లు తీసుకోవచ్చని విశాఖ రీజనల్ మేనేజర్ అంధవరపు అప్పలరాజు తెలిపారు.

పంపకాలపైనే ఆశ!

... 5వ పేజీ తరువాయి

చెబుతున్నారు. అంతేకాకుండా పార్టీలో బాగా నమ్మకస్తుల ద్వారా బహుమతులు, డబ్బు పంపిణీ చేపట్టేందుకు వీలుగా ఏర్పాట్లు చేసుకోవాలని అభ్యర్థులకు సూచించినట్టు సమాచారం. షెడ్యూల్ విడుదలైన తర్వాత పోలీసు తనిఖీలు, ప్రతిపక్షాల నిఘా ఉంటుందని, ఈ నేపథ్యంలో పంపిణీకి సంబంధించిన నగదు/బహుమతులను ఇప్పటినుంచే వార్డులకు తరలించాలని కూడా నిర్దేశించారని కొందరు వైసీపీ నేతలే చెబుతున్నారు. ఐప్యాక్ బృందాల ఆదేశాలు, సూచనల నేపథ్యంలో వైసీపీ అభ్యర్థులు ఓటర్లకు తాయిలాల పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నట్టు సమాచారం. ఆత్మీయ సమావేశాల పేరిట తాయిలాలు పంపిణీకి రంగం సిద్ధం చేస్తున్నారని తెలిసింది.

ఏఎంసీలో అమ్మకానికి ఉద్యోగాలు!

... 5వ పేజీ తరువాయి

దళారులు రంగంలోకి దిగారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని అభ్యర్థుల్లో ఆశలు రేకెత్తించారు. పోస్టును బట్టి రేటును నిర్ణయించి, వసూలుకు తెగబడ్డారు. ఒక్కో కాంట్రాక్టు పోస్టుకు సుమారు రూ.6 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు, అవుట్ సోర్సింగ్ పోస్టుకు రూ.3 లక్షల నుంచి రూ. నాలుగు లక్షల వరకు రేటు నిర్ణయించారు. ఇప్పటికే చాలామంది నుంచి డబ్బు వసూలు చేసినట్టు తెలిసింది. అంతేకాదు క్లాస్‌ఫోర్ వాచ్‌మెన్ పోస్టులకు కూడా సుమారు రూ.లక్షన్నర చొప్పున వసూలు చేశారని సమాచారం.

దందాలో ఏఎంసీ ఉద్యోగులు

ఉద్యోగాల అమ్మకాల వ్యవహారంలో వైద్య కళాశాలకు చెందిన ముగ్గురు ఉద్యోగులు కూడా ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ వసూళ్లకు వైద్య కళాశాలకు చెందిన ఉన్నతాధికారుల ప్రోద్బలం ఉందనే విమర్శలున్నాయి. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి, ఉద్యోగాల ఎంపికను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని పలువురు అభ్యర్థులు కోరుతున్నారు.

మాట్లాడదాం రండి!

... 5వ పేజీ తరువాయి

గండి బాబ్జీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో అప్రమత్తమైన అధిష్ఠానం, వెంటనే బాబ్జీతో మాట్లాడాలని విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్‌కు సూచించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం బాబ్జీతో శ్రీభరత్ భేటీ అయ్యారు. పొత్తుల కారణంగా సీటు దక్కలేదని, దక్షిణ ఇన్‌చార్జిగా కొనసాగాలని సూచించారు. పార్టీపరంగా ప్రాధాన్యత ఉంటుందని చెబుతూ శనివారం విజయవాడ రావాలని కోరారు. అధినేత, పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌ను కలిసి మాట్లాడాలని సూచించారు. బాబ్జీ కూడా తన అనుచరులతో మాట్లాడి ఏ విషయం చెబుతానని, ఇందుకోసం ఒక రోజు సమయం కావాలని కోరారు.

ప్రాణం తీసిన గతుకుల రోడ్డు

... 5వ పేజీ తరువాయి

గంటల సమయానికి వడ్డాది-పాడేరు ఆర్అండ్‌బీ రోడ్డులో కేజేపురం జంక్షన్ వద్దకు చేరుకున్నారు. ఇక్కడ రహదారి మొత్తం గోతులు ఏర్పడి పూర్తిగా ఛిద్రమైంది. గోతులను తప్పించే క్రమంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పింది. ఇదే సమయంలో ఎలమంచిలి ప్రాంతంలోని ఒక కంపెనీ నుంచి సిమెంట్ లోడుతో అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టుకు వెళుతున్న లారీ ఢీకొన్నది. దీంతో వాహనం నడుపుతున్న ఈశ్వరరావు ఎడమవైపునకు పడిపోగా, వెనకు కూర్చున్న సత్యవతి కుడివైపును పడిపోయింది. క్షణాల్లో లారీ ఆమె మీద నుంచి వెళ్లడంతో శరీరం మొత్తం నుజ్జునుజ్జయి సంఘటన స్థలంలోనే మృతిచెందింది. ఈశ్వరరావు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో మృతురాలి కుమారుడు శివశంకర్ (గ్రామ వలంటీరు) ఇక్కడకు వచ్చి కన్నీరుమున్నీరు అయ్యాడు. ఎస్ఐ దామోదరనాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని లారీ డ్రైవర్ దోకల సింహాచలంనాయుడుని అదుపులో తీసుకున్నారు. శివశంకర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ప్రమాదం జరిగిన ప్రదేశానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఎం.కోటపాడు గ్రామం వుందని, ఐదు నిమిషాల్లో ఇంటికి చేరుకుంటారని, ఇంతలోనే సిమెంట్ లారీ రూపంలో వచ్చిన మృత్యువు ఆమెను కబళించిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు బాగుండి వుండే ఈ ప్రమాదం జరిగేది కాదని అభిప్రాపయడ్డారు.



ప్రమాదకరంగా ఉన్న ఫుట్‌పాత్

ఆదమరిస్తే అంతే సంగతులు !

ఆరిలోవ, మార్చి 15 : జీవీఎంసీ 15వ వార్డు బీఆర్‌టీఎస్ రోడ్డులో ఉన్న ఫుట్‌పాత్‌లపై కొన్నిచోట్ల పలకలు లేకపోవడంతో ప్రమాదకరంగా ఉన్నాయి. ముఖ్యంగా పెదగదిలి జంక్షన్ నుంచి చినగదిలి వైపు వెళ్లే రోడ్డులోని ఫుట్‌పాత్‌పై పలకలు వేయకపోవడంతో రాత్రి వేళ పాదచారులు గోతుల్లో పడి గాయాలపాలవుతున్నారు. మేయర్ క్యాంపు కార్యాలయానికి సమీపంలో ఉన్న ఫుట్‌పాత్ నుంచి నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఏమాత్రం అజాగ్రత్తగా నడిచినా గోతులో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఓపెన్ స్కూల్ విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ

భీమునిపట్నం (రూరల్), మార్చి 15 : మండలంలోని చిప్పాడ, నాగమయ్యపాలెం, అన్నవరం తదితర గ్రామాల్లో పదో తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ పరీక్షలు రాస్తున్న వారికి స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో శుక్రవారం హాలు టికెట్లు పంపిణీ చేశారు. 15 మంది టెన్త్ విద్యార్థులకు, 18 మంది ఇంటర్ విద్యార్థులకు దివీస్ సామాజిక సేవా విభాగం అధికారి సురేష్ చేతుల మీదుగా వీటిని అందించారు. పరీక్షలు రాస్తున్న వారికి అవసరమైన రూ. 28 వేల ఫీజును దివీస్ యాజమాన్యం ఇదివరకే చెల్లించింది.ఈ కార్యక్రమంలో దివీస్ సామాజిక సేవా విభాగం అధికారులు శ్రీనివాస్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

సాగర్‌నగర్, మార్చి 15 : రుషికొండ సమీపంలో ప్రేమ సమాజం భూములు చుట్టూ నిర్మిస్తున్న ప్రహరీకి సామగ్రి తీసుకువెళ్తున్న లారీ బ్రేకులు ఫెయిల్ కావడంతో గెడ్డలోకి దూసుకుపోయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. లారీని వేరే లారీ సహాయంతో గెడ్డలో నుంచి బయటకు తీశారు.

మూతపడిన క్యాంటీన్‌ను తెరవాలి

సింహాచలం, మార్చి 15 : కొండదిగువ తొలిపావంచా ఎదురుగా సింహాచలం దేవస్థానానికి చెందిన కేంటీన్ మూతపడి ఉండడంతో స్వామివారి ఖజానాకు నెలకు సుమారు రూ.1.5లక్షల వరకు నష్టం వాటిల్లుతోంది. ఈమేరకు 98వ వార్డుకు చెందిన లోగీశ గణేష్ అనే భక్తుడు ఈనెల 4న స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రెండు కేంటీన్‌లకు బహిరంగ వేలం నిర్వహించగా ఒకటి మాత్రమే వినియోగంలో ఉంది. రెండవ కేంటీన్‌ను గత కొన్నేళ్లుగా ఉద్దేశపూర్వకంగానే మూసి వేసినట్టు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంలో దేవస్థానం లీజెస్ విభాగం అధికారులు ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాగా ఈ విషయమై సంబంధిత పర్యవేక్షణాధికారిని 'ఆంధ్రజ్యోతి'వివరణ కోరగా రెండవ కేంటీన్‌కు మరమ్మతులు జరిపి అప్పగించాలని కాంట్రాక్టర్‌ను సూచించామని, త్వరలోనే కేంటీన్‌ను తెరుస్తామని చెప్పారు.

వినియోగదారుల హక్కులపై విద్యార్థులకు అవగాహన

తగరపువలస, మార్చి 15 : బంగ్లామెట్ట జీవీఎంసీ పాఠశాలలో వినియోగదారుల హక్కుల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అప్పలరాజు, రమేష్ వస్తువుల కొనుగోలులో జరుగుతున్న మోసాలు, వినియోగదారుల హక్కుల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం పలు పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు.

సినిమా గైడ్

● **భీమా :** మెలోడి, సంగం, శ్రీరామ, శారద, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శ్రీకన్య-2 (గాజువాక), నరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్-2 (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)

● **గామి :** జగదాంబ, శరత్, కామేశ్వరి, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక), గణేష్ (తగరపువలస), నటరాజ్ (పెందుర్తి), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం),

● **ప్రేమలు :** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మి (గాజువాక), సప్తగిరి (తగరపువలస)

● **ఇంటి నెం.13 :** రమాదేవి, మోహిని (గాజువాక)

● **ఆపరేషన్ వాలెంటైన్ :** రమాదేవి, మౌర్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజవాక)

● **ఊరు పేరు భైరవకోన :** వెంకటేశ్వర, కామేశ్వరి, కన్య-2 (గాజువాక)

● **హనుమాన్ :** లీలామహల్, నరసింహ (గోపాలపట్నం), మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 24,టమాటా 14, వంకాయలు (తెలుపు) 28, వంకాయలు (నలుపు) 30, బెండకాయలు 20, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 38, బీరకాయలు 36, ఆనపకాయలు 16, కాలీఫ్లవర్ 20, క్యాబేజ్ 22, క్యారేట్ 24, దొండకాయలు 20, బంగాళా దుంపలు 21, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 40, అల్లం (పాతది) 130, బరబటి 16, ముల్లంగి 20, నిమ్మకాయలు (కిలో) 110, గోరుచిక్కుడు 32, దోస కాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 150, కొబ్బరికాయ (పెద్దది) 22, బీన్స్ (పెన్సిల్) 52, ఆగాకర 52, పొటల్స్ 90, కీరదోస 26, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 50, చిలగడదుంపలు 26 , కంద 60, దేముడు చిక్కుడు 56, కొండఉసిరి 65, కరివేపాకు (కిలో) 50,కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 55, బూడిద గుమ్మడికాయ 26, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 55.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	425
విజయనగరం	429
శ్రీకాకుళం	429

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	-- 92
ఫారం ధర	-- 112
విత్ స్కిన్	-- 196
స్కిన్‌లెస్	-- 206

మరికొన్ని సిటీ వార్తలు పేజీ 12 లో..

యువకులపై ఎమ్మెల్యే జులుం

- గ్రామంలోని సమస్యలపై ప్రశ్నించిన వారిపై ముత్తంశెట్టి అసహనం, ఆగ్రహం
- పోలీసులతో బెదిరింపు
- విలేకరుల ఫోన్లలో వీడియోలు, ఫొటోలు తొలగించాలని ఆదేశం



సమస్యలపై ప్రశ్నిస్తున్న గణేష్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

విశాఖపట్నం, మార్చి 15 : గ్రామంలో పారిశుధ్యం బాగోలేదు, కాలువలు కడతామని మూడు నెలల క్రితం నిధులు విడుదల చేసినా పనులు చేయలేదని విన్నవించిన యువకులపై ఎమ్మెల్యే అధికార జులుం చూపించారు. నాలుగు సంవత్సరాల మూడు వందల రోజుల్లో చేయనిది ఇప్పుడు శంకుస్థాపనలు చేసి పనులు ఎలా పూర్తి చేస్తారని అడిగిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏయ్ పోలీసులు వారిని అరెస్టు చేయండి, స్టేషనుకు తీసుకువెళ్లండని అంటూ హుకుం జారీ చేశారు. ఈ గ్రామంలో ఈనెల 14న రాత్రి జల జీవన్ మిషన్ పనుల శంకుస్థాపనతో పాటు రామాలయం నిర్మాణానికి భూమి పూజకు వచ్చిన ఎమ్మెల్యే అక్కడ ఏర్పాటు చేసిన సభలో తన హయాంలో చేపట్టిన పనుల గురించి చెప్పుకొచ్చారు. అనంతరం గ్రామానికి చెందిన గణేష్ అనే యువకుడు తమ గ్రామంలో మురుగు కాలువలు లేవు, అపారిశుద్ధ్యంతో ప్రజారోగ్యం పాడవుతోందని సమస్యను పరిష్కరించాలని చెప్పగా అతనిపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. అందరి ముందు అతనిని హేళన చేస్తూ అందరికీ పథకాలు అందుతున్నాయి కదా అని ప్రజలతో చెప్పించారు. అదే సమయంలో వెంకటేష్ అనే యువకుడు నాలుగు సంవత్సరాల 300 రోజుల్లో చేయని పనులు ఇప్పుడు పూర్తయవుతాయా అని ప్రశ్నించారు. అతని తల్లి కూడా ఉన్నవారికే ఇంటి స్థలాలు ఇచ్చారని, అర్హులకు స్థలాలు ఇవ్వలేదని చెప్పారు.దీంతో ఎమ్మెల్యే సహనం కోల్పోయి ఏయ్ నువ్వు ఆగు, ఏగస్ట్రాలు మాట్లాడకని హుంకరించారు. దీంతో వెంకటేష్ కలుగజేసుకొని ఎగస్ట్రాలు ఎందుకంటారండి, కాలువలు కడతామని చెప్పి మూడు నెలలయినా పనులు చేయలేదని అడుగుతున్నామని, అది తమ హక్కు అని చెప్పారు. దీంతో ఎమ్మెల్యే మరింత ఆగ్రహం వ్యక్తం చేసి సీఐ, ఎస్సైలను వారి దగ్గరకు పంపించి అరెస్టు చేయమని ఆదేశిస్తూ వారిని బెదిరించారు. ఈ ఘటనను వీడియో, ఫొటోలు తీస్తున్న విలేఖర్లను కూడా వీడియో తీయొద్దని, వాటిని డిలీట్ చేయించాలని పోలీసులకు చెప్పారు.ప్రజా సమస్యలను సావధానంగా వినాల్సిన ఎమ్మెల్యే సమస్యలు విన్నవించడానికి వచ్చిన వారిపై ఈవిధంగా ఆగ్రహం, అసహనం వ్యక్తం చేస్తూ ఎగతాళి చేస్తే ఎలాగని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎమ్మెల్యే ఈవిధంగా వ్యవహరించడం ఈ ఒక్క సారే కాదని, గతంలోనూ పత్రికా విలేఖరిపైన, సమస్య చెప్పడానికి వచ్చిన రైతులపైన, ఎంపీడీఓపైన నోరు పారేసుకున్న ఘటనలు చాలానే ఉన్నాయి.

అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

- ఆర్డీవో ఎస్.భాస్కర్‌రెడ్డి
- ఎన్నికల సిబ్బందితో సమావేశం





మాట్లాడుతున్న ఆర్డీవో భాస్కర్‌రెడ్డి, సమావేశానికి హాజరైన అధికారులు

భీమునిపట్నం, మార్చి 15 : ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎస్. భాస్కర్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన మండల కార్యాలయంలో ఎన్నికల సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీసు ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నుంచి నియమావళికి లోబడి పని చేయాల్సి వుంటుందన్నారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, నో వయోలెన్స్, నో రీ పోల్ అన్న విధంగా ప్రశాంతంగా జరిగేలా చూడాలని చెప్పారు. ఆయా సెక్టార్ల పరిధిలో రాజకీయ నాయకుల కదలికలు, సమాజ పరిస్థితులను ముందుగా తెలుసుకోగలిగితే శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఈవీఎం కమిషనింగ్, పోల్ ప్రాసెస్‌లపై పూర్తి అవగాహన కలిగి వుండాలన్నారు. నోటిఫికేషన్ వచ్చిన 24 గంటల్లో రాజకీయాలకు సంబంధించిన బ్యానర్లు, హోర్డింగ్‌లను, పోస్టర్లను తొలగించాలని ఆదేశించారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు వైట్ క్లాత్ చుట్టాలని సూచించారు. సమావేశంలో భీమిలి, ఆనందపురం, పద్మనాభం, విశాఖ రూరల్ మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు పోలీసు అధికారులు, పాల్గొన్నారు.



రోగులకు మందులు అందిస్తున్న శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి

750 మందికి వైద్య పరీక్షలు

పెదవాల్తేరు, మార్చి 12 : చినవాల్తేరు రజకవీధిలో 21వ వార్డు టీడీపీ అధ్యక్షుడు పీతల అవినాష్, 20వ వార్డు అధ్యక్షుడు బైరెడ్డి పోతన్నరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఎన్‌టీఆర్ సేవా సమితి, ఎంవీవీఎస్ మూర్తి ట్రస్టు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని టీడీపీ విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జి ఎం. శ్రీభరత్, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. చినవాల్తేరు రజకవీధి, హోమన హోటల్ పరిసర ప్రాంతాలకు చెందిన 750 మంది రోగులకు గీతం వైద్యులు పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ గీతం విద్యా సంస్థల చైర్మన్ శ్రీభరత్ ఆధ్వర్యంలో నగరంలోని అన్ని వార్డుల్లోనూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొట్టా వెంకటరమణ, నక్క వినయ్, మురళి, చిన్ని, వెంకటరావు, ప్రసాద్, శ్రీను, దేవుడుబాబు పాల్గొన్నారు.

మహిళా శిశు సంక్షేమ పథకాలపై అవగాహన



ర్యాలీలో పాల్గొన్న గ్రామైక్య సంఘాల సభ్యులు, అధికారులు

పద్మనాభం, మార్చి 15 : మహిళా శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాలపై గ్రామైక్య సంఘాల సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజరు ఉమాజానకి చెప్పారు. పద్మనాభంలోని స్త్రీశక్తి భవనంలో శుక్రవారం ఆమె గ్రామైక్య సంఘాల సభ్యులు, సహాయకులు, గ్రామ ఆరోగ్య కార్యకర్తలకు మహిళా శిశు సంక్షేమ శాఖ సేవలు, పోషన్ పక్వాడా పక్షోత్సవాల్లో భాగంగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడంతో పాటు చిన్నారుల సమగ్ర వికాసానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి పథకాలను వినియోగించుకునేలా చైతన్యపరచాలని చెప్పారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

జాతీయ యోగా పోటీలకు భీమిలి క్రీడాకారుడు

భీమునిపట్నం, మార్చి 15 : పట్టణంలోని జేజే పవర్ జిమ్‌కు చెందిన విద్యార్థి కనకల వెంకటేష్ జాతీయ యోగాసన పోటీలకు ఎంపికైనట్టు జిమ్ యోగా మాస్టర్ ఎన్. శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో పాల్గొన్న వెంకటేష్ నైపుణ్యాన్ని ప్రదర్శించడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్టు చెప్పారు. ఈమేరకు అతను యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి 23 వరకు పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీలో జరిగే 48వ సీనియర్ జాతీయ యోగా పోటీల్లో పాల్గొనున్నారు.

యర్రాజ్ సేవలు అభినందనీయం



యర్రాజ్‌ను సత్కరిస్తున్న యూనియన్ సభ్యులు

సిరిపురం, మార్చి 15 : జీవీఎంసీ ఎంప్లాయీస్ యూనియన్‌కు 25 ఏళ్లుగా బొట్టా యర్రాజ్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఆ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎం. ఆనందరావు అన్నారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న యూనియన్ కార్యాలయంలో వైఎస్సార్‌టీయూసీ కార్యదర్శిగా రాష్ట్ర కమిటీలో నియమితులైన యర్రాజీని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పల్లా ఆనంద్, బంగారు కుమార్, పి. కనకరాజు, బాచినాయుడు, ఆర్. సత్యం పాల్గొన్నారు.

ఉక్కు ఉద్యోగిపై మరో ఉద్యోగి దాడి

ఉక్కుటౌన్‌షిప్, మార్చి 15 : స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్‌లో ఓ ఉద్యోగిపై మరో ఉద్యోగి దాడి చేసిన సంఘటన గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్టీల్‌ప్లాంట్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. బయోమెట్రిక్ అంశంపై ఉక్కు యువ ఉద్యోగులు ఒకచోట చేసి టౌన్‌షిప్‌లో ఓ నాయకుడి ఇంటికి వెళ్లారు. అక్కడ వాగ్వాదం చోటుచేసుకోవడంతో కోకోవెన్ ఉద్యోగి పల్లా పెంటారావు తనను డ్రైనేజీలోకి తోసేశాడని ఎస్‌ఎంఎస్ విభాగం ఉద్యోగి డి. రాంబాబు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాళ్లకు గాయం కావడంతో రాంబాబు ఉక్కు ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి సతీమణి సుజన, తదితరులు

తూర్పులో వెలగపూడిని గెలిపించండి

ఎంవీపీ కాలనీ, మార్చి 15 : టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెలగపూడి రామకృష్ణబాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి సుజన ఓటర్లను కోరారు. శుక్రవారం ఆమె ఎంవీపీ కాలనీ, తొమ్మిదో వార్డు పరిధిలోని విశాలాక్షినగర్, తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంచి టీడీపీకి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు పద్మజ, సీత, మాధురి, శ్రీలక్ష్మి, సబిత, సరోజ, రాధిక, సుమ పాల్గొన్నారు.

అనర్హులకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

ఆనందపురం, మార్చి 15 : మండలంలోని వేములవలస గ్రామంలో అనర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించడాన్ని గ్రామస్తులు వ్యతిరేకించారు. ఈమేరకు శుక్రవారం వారు ప్రజా తీర్పు పేరిట సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ పంచాయతీలో మొదటి లిస్టులో 98 మంది అనర్హులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేశారన్నారు. ఈ విషయమై అధికారులకు, ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినా..ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. స్థానిక వైసీపీ నాయకులు ఎమ్మెల్యే మాటను కూడా పట్టించుకోకుండా వాళ్లకి నచ్చిన వారికి ఇళ్ల పట్టాలు ఇస్తున్నారని, రెండో జాబితాలోనూ అదే వైఖరి కనబరుస్తున్నారని ఆరోపించారు. వాలంటీర్లను కూడా బెదిరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా వారి వైఖరి మారకపోతే ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో చూపిస్తామన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

భీమునిపట్నం, మార్చి 15 : భీమిలి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా వున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీవో ఎం. శ్రీదేవి తెలిపారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కార్యకర్త పోస్టులు బి. తాళ్లవలస-1, వెల్లంకిలో ఖాళీగా ఉన్నాయని, రోస్టర్ ప్రకారం ఎస్టీ కేటగిరీలకు కేటాయించామన్నారు. గెద్దపేట, దిబ్బమీదపాలెం, పాతపాలెం, విజయరాంపురం, వర్డ్-1 వెంపాడవారివీధి, కొయ్యపేట, వేములవలస, వార్డు-6 కొమ్మాది, చిప్పాడ-1, రౌతులపాలెం-1, ముచ్చర్ల, కణమాం, పద్మనాభం కేంద్రాల్లో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నట్టు చెప్పారు. వీటిలో గెద్దపేట, దిబ్బమీదపాలెం పోస్టులను ఓసీ, పాతపాలెం, విజయరాంపురం ఎస్సీ, పద్మనాభం బీసీ-ఈ, మిగిలిన పోస్టులు ఎస్టీలకు కేటాయించినట్టు తెలిపారు. అర్హులైన వారు ఈనెల 23లోగా భీమిలి కృష్ణా కాలనీలో వున్న కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఆమె సూచించారు.

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు

పద్మనాభం, మార్చి 15 : పద్మనాభంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు వచ్చేనెల 11లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ తెలిపారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరో తరగతి, ఇంటర్ ఎంపీసీలో ప్రవేశాలకు దరఖాస్తు ప్రక్రియ ఈనెల 12 నుంచి ప్రారంభమైందన్నారు. వీటితో పాటు ఏడు, ఎనిమిది, తొమ్మిదో తరగతుల్లో మిగులు సీట్ల భర్తీకి కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, అనాథలు, బడి బయట పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన బాలికలకు ప్రవేశాల్లో అవకాశం కల్పిస్తారన్నారు. దరఖాస్తు చేసుకునే బాలికల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.1.20లక్షలలోపు ఉండాలన్నారు. పూర్తి వివరాలకు 18004258599 టోల్ ఫ్రీ నెంబరును సంప్రతించాలని ఆమె సూచించారు.

విద్యార్థులకు స్టేషనరీ సామగ్రి పంపిణీ

భీమునిపట్నం, మార్చి 15 : నెహ్రూ రోడ్‌లో వున్న జీవీఎంసీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్లాంక్‌లు, కంపాస్ బాక్స్‌లు, స్కేల్, పెన్ను, పెన్సిళ్లు తదితర పరీక్షా సామగ్రిని అందజేశారు. ఫౌండేషన్ ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సీహెచ్.సింహాచలం, ఆదర్శ హిందీ ప్రేమి మండలి అధ్యక్షుడు కేఎస్‌ఆర్ కృష్ణారావు, గంటా నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అప్పన్న నిత్య కల్యాణం



సింహాచలం, మార్చి 15 : వరాహలక్ష్మీనృసింహస్వామి ఆర్జిత నిత్య కల్యాణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు.ప్రత్యక్షంగా పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం ఆగమ శాస్త్ర విధానంలో కల్యాణ క్రతువు జరిపారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

20న సీతారాముల తిరు కల్యాణం

సింహాచలం, మార్చి 15 : సింహగిరిపై ఈశాన్య దిక్కున గంగధారకు సమీపంలో కొలువుదీరి ఉన్న సీతారాముల వార్షిక తిరు కల్యాణ మహోత్సవం ఈనెల 20న జరగనుంది. ఏటా ఫాల్గుణ మాస శుక్లపక్ష ఏకాదశి నాడు సీతారాముల వార్షిక తిరు కల్యాణోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈమేరకు ఈనెల 19న అంకురార్పణ, ఋత్విగ్వరణములతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టి 20న కల్యాణం నిర్వహించనున్నారు. 25వ తేదీలో ఉత్సవాలు పూర్తవుతాయి. అనంతరం పున్నమి నాడు అప్పన్నస్వామిని కొండదిగువకు తీసుకువచ్చి ఉద్యానవనం మండపంలో డోలోత్సవం,వసంతోత్సవాలు జరిపి కొండ దిగువ గ్రామంలోని మూడు మాడ వీధుల్లో తిరువీధి నిర్వహిస్తారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

- అనకాపల్లి జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ



సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ మురళీకృష్ణ

విశాలాక్షినగర్, మార్చి 15 : ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే కోడ్ అమల్లోకి వస్తుందని, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది ఎన్నికల నియమావళి అనుసరించి క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ సూచించారు. కైలాసగిరి కొండ దిగువున ఉన్న ఆర్మ్‌డ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్ మైదానంలో శుక్రవారం ఆయన రిజర్వ్ స్టాఫ్ పరేడ్‌ను సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతిభద్రతలకు నష్టం జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రిజర్వ్ సిబ్బందికి ఉన్నట్టే హోంగార్డుల సంక్షేమానికి త్వరలో సొసైటీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. తొలుత ఆయన సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి. నాగేశ్వరరావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సతీష్, మన్మథరావు, సంజీవరావు, నరసింహమూర్తి, అరవింద్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

కాపులుప్పాడలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

భీమునిపట్నం, మార్చి 15 : కాపులుప్పాడలో కొత్తగా నిర్మించిన ఏపీ ఐబీసీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జోన్-3 ఈఈ పోలాకి శ్రీనివాసరావు మాట్లాడుతూ రూ. 8 కోట్లతో సబ్ స్టేషన్‌ను నిర్మించామన్నారు.దీనివల్ల కాపులుప్పాడ పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా మెరుగ్గా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండలరావు, ఏపీఈపీడీసీఎల్ విశాఖ సూపరింటెండెంట్ ఇంజనీరు ఎన్. మహేంద్రనాథ్, డీఈఈ రొంగలి రమేష్, ఏఈఈలు ఉర్ల సకరయ్య, బొట్ట రవి, తదితరులు పాల్గొన్నారు.

'వండర్ కిడ్స్' విద్యా విధానం స్ఫూర్తిదాయకం



విద్యార్థులతో మాట్లాడుతున్న బృంద సభ్యులు

సిరిపురం/మద్దిలపాలెం, మార్చి 15 : విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కృతి సంప్రదాయాలను సమపాళ్లలో అందిస్తున్న స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ విద్యా విధానం స్ఫూర్తిదాయకమని ఢిల్లీకి చెందిన విద్యా వేత్తల బృందం కొనియాడింది. సిరిపురం వీఐపీ రోడ్డులోని స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ పాఠశాలను ఆ బృందం శుక్రవారం సందర్శించింది. పాఠశాలలో వినూత్న విద్యా విధానాలు, విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యాన్ని పరిశీలించారు. కేజీ లెవల్ వరకు బుక్స్, హోంవర్క్ ఉండడం గుర్తించారు. పాఠశాలను వినూత్నంగా నడుపుతున్న ప్రిన్సిపాల్ మళ్ల రామునాయుడును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ మెంబర్ కృష్ణారెడ్డి, విశాఖ అపుస్మా సభ్యుడు ఎంవీవీ సత్యనారాయణ, ఢిల్లీ, హరియాణాకు చెందిన విద్యావేత్తలు పాల్గొన్నారు.

కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ సమీక్షకు ఏయూ రిజిస్ట్రార్

విశాఖపట్నం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫౌండేషన్ ఢిల్లీలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఏయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జేమ్స్ స్టీఫెన్ శుక్రవారం హాజరయ్యారు. మంత్రిత్వ శాఖ కార్యదర్శి సౌరబ్ గార్గ్, అదనపు కార్యదర్శి అమిత్ కుమార్ ఘోష్, జాయింట్ సెక్రటరీ స్వరంజన్ సస్మాల్, రాధిక చక్రవర్తి ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. సమీక్షకు దేశంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చైర్ ప్రొఫెసర్లు 24 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టీఫెన్ ఏయూలో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



ప్రతిజ్ఞ చేస్తున్న గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ కార్యకర్తలు

ఆరిలోవ, మార్చి 15 : గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సం పూర్ణ ఆరోగ్యవంతంగా ఉంటారని వైద్యురాలు కిరణ్ లలిత అన్నారు. శుక్రవారం ఆమె బాలాజీ నగర్ లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో జరిగిన పౌష్టికాహార వారోత్సవాల్లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సెల్వి, తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్ పథకాలతో పేదలకు మేలు'



పథకాల గురించి వివరిస్తున్న నూకరాజు

భీమునిపట్నం, మార్చి 15 : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఉమ్మడిగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల వల్ల పేదలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. శుక్రవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి గొల్లలపాలెం, పరిసర ప్రాంతాల్లో ప్రజలకు సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారోజు సంజీవ్, వియ్యపు పోతురాజు, పీతల వెంకటరావు, నక్కిళ్ల వెంకటరావు, రాజగిరి రమణ, సత్తరవు చిన్న పాల్గొన్నారు.